


# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, గురువారం 21-01-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 112 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## మళ్లీ కర్ణాటక నెంబర్ 1.. తెలంగాణ 4

### ఏడో స్థానంలోకి ఎగబాకిన ఏపీ

### నీతిఆయోగ్ ఇన్నోవేషన్ ఇండెక్స్ ర్యాంకుల విడుదల



దిల్లీ: దేశ ప్రగతిలో నూతన ఆవిష్కరణల పాత్రను తెలిపే ఇన్నోవేషన్ ఇండెక్స్ -2020ని నీతి ఆయోగ్ విడుదల చేసింది. ప్రపంచ ఆవిష్కరణల సూచీ తరహాలో రూపొందించిన ఈ సూచీని నీతిఆయోగ్ ఉపాధ్యక్షుడు రాజీవ్ కుమార్, సీఈవో అమితాబ్ కాంత్ తదితరులు బుధవారం విడుదల చేశారు. ఈ ఇండెక్స్‌లో గతేడాదిలాగే మళ్లీ కర్ణాటకే తొలి ర్యాంక్‌లో నిలిచింది. తెలంగాణ నాలుగో స్థానాన్ని పదిలం చేసుకోగా.. గతేడాదిలో 10 స్థానంలో ఉన్న ఏపీ మరింతగా మెరుగుపడి ఏడో స్థానంలోకి వచ్చింది.

దేశంలోని 17 పెద్ద రాష్ట్రాలు/ 10 ఈశాన్య రాష్ట్రాలు/ 9 కేంద్రపాలిత, సిటీ స్టేట్స్‌గా విభజించి వాటి పనితీరు ఆధారంగా ఈ ఇండెక్స్‌ను రూపొందించింది. 17 పెద్ద రాష్ట్రాల జాబితాలో కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు తొలి మూడు ర్యాంకుల్లో నిలిచాయి. ఆ తర్వాతి స్థానాల్లో తెలంగాణ, కేరళ, హరియాణా, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, యూపీ, పంజాబ్, పశ్చిమబెంగాల్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒడిశా, ఝార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, బిహార్‌లు నిలిచాయి. అలాగే, ఈశాన్య రాష్ట్రాల కేటగిరీలో హిమాచల్ ప్రదేశ్ తొలి ర్యాంక్‌లో నిలవగా.. కేంద్రపాలిత ప్రాంతాల జాబితాలో దిల్లీ అగ్రస్థానంలో ఉంది. నూతన ఆవిష్కరణలకు ఊతమివ్వడంలో ఆయా రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల పనితీరు, తమ బలాలతో పాటు లోటుపాట్లను సరిచేసుకొని కొత్త ఆవిష్కరణల దిశగా వెళ్లడం తదితర అంశాల్లో వచ్చిన సగటు స్కోరు ఆధారంగా ఈ ఇన్నోవేషన్ ఇండెక్స్‌ను రూపొందించారు.

### వాల్తేర్ క్లబ్ వివాదంలో

## సిట్ జోక్యం వద్దు

### ఏపీ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

అమరావతి: విశాఖలోని వాల్తేర్ క్లబ్ సివిల్ వివాదంలో జోక్యం చేసుకోవద్దని సిట్‌ను హైకోర్టు ఆదేశించింది. తమ భూములపై సిట్‌కు విచారించే అధికారం లేదని హైకోర్టులో వాల్తేర్ క్లబ్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఇవాళ ఉన్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. క్లబ్ తరపున మాజీ అడ్వొకేట్ జనరల్, సీనియర్ న్యాయవాది డీవీ సీతారామమూర్తి, ప్రముఖ న్యాయవాది ఎన్.అశ్వినీకుమార్ వాదనలు వినిపించారు. క్లబ్ భూములకు సంబంధించి సెటిల్‌మెంట్ పట్టా పొందారని..

తరువాయి 2లో..

## ఏపీ ఐపీఎస్‌లకు జాతీయ అవార్డులు



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలువురు ఐపీఎస్ అధికారులకు 'అంత్రిక్ సురక్ష సేవ పతకం-2020' అవార్డులను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన పోలీస్ అధికారులను కేంద్రం ఈ మెడల్స్‌కు ఎంపిక చేసింది. వీటిని డీజీపీ గౌతమ్ సవాంగ్ మంగళగిరిలోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం అందజేశారు. మెడల్స్ అందుకున్న వారిలో డీఐజీ పాలరాజు(ఏపీ పోలీస్ టెక్నికల్ చీఫ్), అనంతపురం రేంజ్ డీఐజీ క్రాంతి రాణా టాటా, పోలీస్ ప్రధాన కార్యాలయంలో శాంతిభద్రతల డీఐజీ రాజశేఖర్‌బాబు, నెల్లూరు ఎస్పీ భాస్కర్ భూషణ్, గుంటూరు రూరల్ ఎస్పీ విశాల్ గున్ని ఉన్నారు.

### నేడు నిత్యావసర సరుకులు డోర్ డెలివరీ..

## సీఎం వైఎస్ జగన్ చేతుల మీదుగా ప్రారంభం





అమరావతి : నేను విన్నాను, నేను చూశాను, నేను ఉన్నాను అంటూ పాదయాత్రలో చెప్పిన ప్రతీ మాటను అక్షరాలా చేసి చూపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలుచేస్తూ తనదైన పాలన అందిస్తున్నారు. పాదయాత్రలో ప్రజల కష్టాలను స్వయంగా చూసిన ఆయన.. ముఖ్యమంత్రి అవగానే వాటిని పరిష్కరిస్తూ సుపరిపాలన దిశగా అడుగులు వేస్తున్నారు. నాడు పాదయాత్రలో ప్రజాపంపిణీ వ్యవస్థలో కార్డుదారులు ముఖ్యంగా రోజువారీ కూలీలు, వృద్ధులు, రోగులు పడుతున్న కష్టాలను గమనించి సమూలంగా మార్పులు తీసుకువస్తానని హామీ ఇచ్చిన వైఎస్ జగన్ ఇప్పుడు ఆ హామీని కూడా నెరవేరుస్తున్నారు. ఇంటివద్దకే రేషన్ సరుకులు ఇవ్వాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో భాగంగా మునుపెన్నడూ లేని విధంగా మెరుగుపరిచిన నాణ్యమైన స్వర్ణ రకం బియ్యాన్ని కార్డు దారుని ఇంటి వద్దే మొబైల్ వాహనం ద్వారా పంపిణీ చేయడమే లక్ష్యంగా సంవత్సరానికి రూ. 830 కోట్లు అదనంగా వెచ్చించి ఈ పథకం రూపొందించారు. విజయవాడ బెంజ్ సర్కిల్ వేదికగా గురువారం నాడు (21.01.2021) కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లాలకు సంబంధించిన 2,500 డోర్ డెలివరీ వాహనాలను వైఎస్ జగన్ ప్రారంభించనున్నారు.

**నాణ్యమైన బియ్యం..**

ఇప్పటివరకూ ప్రజా పంపిణీ వ్యవస్థలో కార్డుదారులకు పంపిణీ చేయబడుతున్న బియ్యంలో నూకల శాతం, రంగుమారిన శాతం అధికంగా ఉండడం వల్ల కార్డుదారులు తినని బియ్యం రకాలు ఉండడం వల్ల ఎక్కువశాతం మంది వినియోగించడం లేదు. ఈ సమస్యకు పరిష్కారంగా కార్డుదారులు ఇష్టంగా తినగలిగే మెరుగపరిచిన నాణ్యమైన స్వర్ణ రకం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో భాగంగా నాణ్యతపై ప్రజల్లో ఉన్న తీవ్ర అసంతృప్తిని తొలగించి ఎక్కువ శాతం ప్రజలు ఇష్టంగా తినే స్వర్ణ రకం బియ్యాన్ని పంపిణీ చేయుటకు పౌరసరఫరాల శాఖ మొట్టమొదటి సారిగా బియ్యం సేకరణ సమయంలోనే సమూలమైన మార్పులు చేసి రైతుల దగ్గర ధాన్యం కొనుగోలు చేసే సమయంలోనే స్వర్ణ రకం బియ్యానికి ప్రాధాన్యత ఇచ్చి వాటిని మిల్లింగ్ సమయంలోనే నూకలు 15 శాతం, దెబ్బతిన్న బియ్యం 1.5 శాతంకు తగ్గించి మెరుగుపరిచిన స్వర్ణ మధ్యస్థ రకం సార్టెక్స్ బియ్యాన్ని సేకరించి కార్డుదారులకు అందించడం జరుగుతుంది.

**నాణ్యత వివరాలు...**

సార్టెక్స్ బియ్యం గతంలో ఇవ్వలేదు

తరువాయి 2లో..

## యుద్ధ ప్రతిపాదికిన రోడ్ల మరమ్మత్తులు

- జనవరి 10 నుంచి 45 రోజుల్లో పూర్తి చేయాలి
- రూ.560 కోట్లతో మరమ్మతులకు 10లోగా టెండర్లు పూర్తి ..
- మరో రూ.2 వేల కోట్ల రుణం మంజూరుకు చర్యలు
- రూ.9,571 కోట్లతో 915 కి.మీ. మేర జాతీయ రహదారులు
- రూ.12 వేల కోట్లతో కొత్త రోడ్ల పనులు మంజూరు
- ఇందుకోసం వీలైనంత త్వరగా భూ సేకరణ పూర్తి చేయాలి
- ఆర్బీకేల పరిధిలో బహుళ సదుపాయాల కల్పన కోసం నెలాఖరుకు భూమి సమకూర్చాలి
- రోడ్లు, భవనాల శాఖా మంత్రి శంకర్ నారాయణ ..



విశాఖపట్నం : రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి 6400 కోట్లు కేటాయించామని రోడ్లు,భవనాల శాఖా మంత్రి శంకర్ నారాయణ అన్నారు.ఈ సందర్బంగా బుధవారం ఆర్ అండ్ బి జంక్షన్ లో మారియట్ హోటల్లో శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నం పశ్చిమ గోదావరి జిల్లాల రహదారుల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు .సమీక్ష సమావేశం అనంతరం విలేకరులతో మంత్రి మాట్లాడారు .రాష్ట్రాన్ని నాలుగు విభాగాలుగా చేసుకుని ప్రాంతీయ సమావేశాల లో భాగముగా

మొదటి సమావేశం ఉత్తరాంధ్ర మూడు జిల్లాలకు కలిపి విశాఖలో ఏర్పాటు చేసామయన్నారు . ఇటీవల వర్షాలు కురవడం వల్ల కొన్ని చోట్ల రోడ్లు దెబ్బతిన్నాయి.ఈ విషయాలు పై సీఎం తో మాట్లాడి రోడ్ల పునరాభివృద్ధి చేస్తున్నాము.రాష్ట్రం లో రోడ్ల మరమ్మతులకు వెయ్యి కోట్లు అనుమతి ఇచ్చాం.

మార్చి నెలాఖరు లోపు మరమ్మత్తులు పూర్తి చేయాలని నిర్ణయించామన్నారు .450 కోట్ల బకాయిలు చెల్లింపు చేయడానికి నిర్దేశించామని ,

నివర్ తుఫాన్ వల్ల నష్ట పోయిన ప్రాంతాలకు 200 కోట్లు కేటాయించామని ,ఏపీ ఆర్టీసీ 3 వేల కోట్లు గత ప్రభుత్వాలు పక్కదారి పట్టించాయి .6 వేల కోట్ల ఎన్డిపి ప్రాజెక్టు ఇచ్చాం.1150 కోట్లు నాబార్డ్ ద్వారా నిధులు వస్తున్నాయి.గిరిజన ప్రాంతాల్లో ప్రతి ప్రాంతానికి రోడ్ సౌకర్యం కల్పించడానికి వేస్తున్నాము.విశాఖ సుందరికరణకు రోడ్ల అభివృద్ధికి నిధులు అందిస్తున్నామన్నారు .ఈ మేరకు న్యూ డెవలప్ మెంట్ బ్యాంకుతో ఒప్పందం కుదుర్చుకున్నామని తెలిపారు. రివర్స్ టెండరింగ్ విధానంలో 85కోట్లు ఆదా అయ్యాయని, ఇప్పటికే టెండర్లు ఖరారు చేశామన్నారు. గత టీడీపీ ప్రభుత్వం ఆర్టీసీ ద్వారా రుణం తీసుకున్న 3 వేల కోట్లని పక్కదారి పట్టించిని మండిపడ్డారు. 450 కోట్ల బకాయిలు పెట్టి వెళ్లిందని ఆరోపించారు. రాష్ట్రంలో రోడ్ల మరమ్మత్తులకి ప్రభుత్వం ఇప్పటికే 550 కోట్లని కేటాయించిందని, నీడా ద్వారా 1158 కోట్లని రోడ్ల అభివృద్ధి కోసం సమీకరిస్తున్నామని పేర్కొన్నారు. మొదటి ప్రాధాన్యతగా జిల్లాల నుంచి మొదలుకొని తర్వాత మండలస్థాయిలో కూడా రోడ్లని అభివృద్ధి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో రహదారుల పరిస్థితి మెరుగుదలపై 13500 కిలోమీటర్ల రాష్ట్ర రహదారులు మరియు 32725 కిలోమీటర్ల మేజర్ జిల్లా రోడ్లు ఉన్నాయి, మొత్తం 46225 కిలోమీటర్లు ఆర్అండ్‌బి శాఖ నియంత్రణలో ఉన్నాయి. 2020-2021 సంవత్సరానికి ఎస్‌హెచ్, ఎండిఆర్‌ఎస్‌ల నిర్వహణ కోసం రూ .1003 కోట్ల బడ్జెట్ కేటాయించారు .ప్రభుత్వం రూ. 450.00 పెండింగ్ నిర్వహణ బిల్లులు. ఇటీవలి తుఫానులు మరియు వర్షాకాలం కారణంగా, మొత్తం 13 జిల్లాల్లో రోడ్లు విస్తృతంగా దెబ్బతిన్నాయి. ప్రభుత్వం రూ .552.00 కు మంజూరు చేసింది. రహదారులకు జరిగిన నష్టాన్ని పూడ్చడానికి

తరువాయి 4లో..

## క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించండి

### సమగ్ర భూ సర్వేపై సీఎం జగన్ సమీక్ష



అమరావతి: దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ 90 రోజుల్లోగా పట్టా ఇస్తామని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ విధానం సమర్థవంతంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇళ్ల పట్టాల పంపిణీని జనవరి నెలాఖరు వరకూ పొడిగించనున్నట్లు తెలిపారు. వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు- భూ రక్ష పథకంపై క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్ బుధవారం సమీక్ష

తరువాయి 2లో..

## దేవాలయాలపై దాడులు విగ్రహాల ధ్వంసం వెనుక టీడీపీ కుట్రలు

### మంత్రి సీదిరి అప్పలరాజు



తాడేపల్లి: రాష్ట్రంలో దేవాలయాలపై దాడులు, విగ్రహాల ధ్వంసం వెనుక టీడీపీ కుట్రలు దాగున్నాయని మంత్రి సీదిరి అప్పలరాజు వ్యాఖ్యానించారు. ఆలయాలపై దాడులు టీడీపీ కనుసన్నల్లోనే జరుగుతు న్నాయని ఆయన ఆరోపించారు. శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలంలో జరిగిన ఘటన ఇందుకు ఉదాహరణ అని పేర్కొన్నారు. చంద్రబాబు చేస్తున్న విగ్రహ రాజకీయాల వెనుక ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో మంత్రి మాట్లాడుతూ.. సంతబొమ్మాళి మండలంలో నంది విగ్రహాన్ని తొలగిస్తూ టీడీపీ, బీజేపీ కార్యకర్తలు అడ్డంగా బుక్కైనా.. ఆయా పార్టీల నేతలు మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. ఈ ఘటనలో కుట్రకోణం దాగి

తరువాయి 2లో..

## 'పింక్ డైమండ్' పిల్‌ను తోసిపుచ్చిన హైకోర్టు

అమరావతి: తిరుమల శ్రీవారి పింక్ డైమండ్ మనుగడ విషయంలో తగిన విచారణకు ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిల్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. పింక్ డైమండ్ విషయంలో ఇప్పటికే సుప్రీం కోర్టు కమిటీలు రెండు నివేదికలు ఇచ్చాయని, అందువల్ల దీనిపై మళ్లీ విచారణకు ఆదేశించాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. ఈ వ్యవహారంలో ఏ రకంగానూ జోక్యం చేసుకోలేమని తేల్చిచెప్పింది. చదవండి: నేడు పోలవరంపై కీలక భేటీ

ఈ మేరకు సీజే జస్టిస్ అరూప్‌కుమార్ గోస్వామి, న్యాయమూర్తి జస్టిస్ చాగరి ప్రవీణ్‌కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. పింక్ డైమండ్ విషయంలో విచారణకు ఆదేశించాలని కోరుతూ టీడీపీ అధికార ప్రతినిధి విద్యాసాగర్ పిల్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఇందులో ఎంపీ విజయసాయిరెడ్డి, టీటీడీ అప్పటి

తరువాయి 2లో..



# వాహన దారులు అప్రమత్తంగా ఉండాలి

## -ఆర్టీఓ అధికారి శివప్రసాద్




గాజువాక: వాహనం నడిపేటప్పుడు వాహన దారులు అప్రమత్తంగా ఉండాలని గాజువాక ఆర్టీఓ అధికారి శివప్రసాద్ వాహన దారులను హెచ్చరించారు. బుధవారం 32 వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని గాజువాక వరుణ్ మోటార్స్ స్టాక్ యార్డ్ నందు పౌరసరఫరాల శాఖ వారిచే ఎంపిక కాబడిన టువంటి లబ్ధిదారులను ఉద్దేశించి ఆర్టీఓ అధికారి ఐ. శివ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు వాహనం నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, వాహనాలు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా వాడాలని, సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, హెచ్చరించారు. గూడ్స్ వెహికల్ నందు అధిక బరువును, ప్యాసింజర్లను ఎక్కించ రాదని సూచించారు. ఈ కార్యక్రమంలో టి రాజన్న, ఎం వి ఐ, ఎం ఎస్ వి ప్రకాష్, ఏ ఎం వి ఐ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి రేషన్ పంపిణీ విజయవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ జె.నివాస్

శ్రీకాకుళం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వాహనాల ద్వారా ఫిబ్రవరి 1 నుండి పంపిణీ చేయనున్న ఇంటింటికి రేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జె.నివాస్ పేర్కొన్నారు. గురువారం నుండి రేషన్ పంపిణీ విధులు నిర్వహించే 534 వాహనదారులకు శిక్షణ కార్యక్రమం స్థానిక బాపూజీ కళామందిర్ లో బుధవారం ఉదయం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఫిబ్రవరి 1 నుండి జిల్లాలో వాహనాల ద్వారా ఇంటింటికీ రేషన్ పంపిణీ చేసే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. అందులో భాగంగా జిల్లాలో రేషన్ తీసుకునే ప్రతీ ఒక్కరికీ ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత వాహనదారులకు ఉందని అన్నారు. గురువారం నుండి ప్రతీ వాహనదారుడు తమ పరిధిలో గల గ్రామాలను సందర్శించి వాహనాల ద్వారా రేషన్ పంపిణీ చేసే విధానంపై ముందుగా కార్డుదారులకు తెలియజేయాలని సూచించారు. ఫిబ్రవరి 1 నుండి జిల్లావ్యాప్తంగా ఈ పంపిణీ కార్యక్రమం ప్రారంభం కానుందని, ఈలోగా వాహనాల ద్వారా పంపిణీచేసే కార్యక్రమంపై కార్డుదారులకు పూర్తిస్థాయిలో అవగాహన ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

# కాకి అప్పన్న "పరస" కు తరలిరండి

## "మరిడిమాంభ" అమ్మవారి ఆశీస్సులు పొందండి - ఉత్సవకమిటీ ప్రతినిధి కాకిపోలిరెడ్డి



ములగాడ: జనవరి 22వ తేదీ శుక్రవారం మల్కాపురంలోని గ్రామదేవత శ్రీశ్రీశ్రీ మరిడిమాంభ ఆలయ ప్రాంగణంలో వైభవంగా జరిగనున్న " కాకిఅప్పన్న పరస" మహోత్స వానికి పరిసరప్రాంత ప్రజలు తరలిరావాలని శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ అమ్మవారి ఆశీస్సులు పొందాలని, నిర్వాహకులు, తెదేపా సీనియర్ నాయకులు కాకిపాలిరెడ్డి బుధవారం ఒక ప్రకటన ద్వారా కోరారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఏటా జనవరి 22వ తేదీన తన తాతగారైన కీ.శే.కాకి అప్పన్న పేరుమీదుగా "పరస" మహోత్సవాన్ని తమ కుటుంబం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పారిశ్రామిక ప్రాంతంలో అత్యంత పేరు గాంచిన ఈ కాకి అప్పన్న పరస మహోత్సవానికి వచ్చే ప్రజలకు, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా అన్ని ఏర్పాట్లు చేసి నట్లు తెలిపారు. పరస సందర్భంగా శ్రీశ్రీశ్రీ మరిడిమాంభ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అమ్మవారికి నిర్వహిస్తున్న ప్రత్యేక పూజా కార్యాక్రమంలో పాల్గొనాలని, అమ్మవారి అశీస్సులు పొందాలని కోరారు. పరస సందర్భంగా అనేక సాంస్కృతిక, జానపద, సీనీ తదితర కార్యక్రమాలతో పాటు వివిద రకాల స్టాల్స్ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరసలో పాల్గొనే భక్తులు, ప్రజలు తప్పకుండా మాస్కులు ధరించాలని, శానిటైజర్తో చేతులు శుభ్రపర్చుకోవాలని, భౌతిక దూరాన్ని పాటించి కార్యమ్రాన్ని దిగ్విజయం చేయాలని కాకి పోలిరెడ్డి కోరారు.

# రేషన్ పంపిణీ వాహానాల లబ్దిదారులకు అవగాహనా




మధురవాడ : మహా విశాఖ పీఎం పాలెం సాంకేతిక కాలేజిలో ప్రభుత్వం ప్రతిష్మాత్మకం గా చేపడుతున్నఇంటింటి రేషన్ పంపిణీ కి వాహానాలను వాటి లబ్దిదారుని తో అవగాహనా కార్యక్రమాన్నిబుధవారం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అథితిగా జేసీ వేణుగోపాల్ రెడ్డి, డిటిఓ రాజా రత్నం పాల్గొన్నారు.ముందుగా వాహాన లబ్ధిదారులు తో భద్రతా అవగాహాన ప్రార్ధన చేయించారు.అనంతరం ప్రముఖులు మాట్లాడుతూ ప్రతి మండలానికి ఒక విలేజ్ రెవెన్యూ అదికారిని నియమించమని, ప్రతి వాహాన దారుడు సుమారు 1600 కుటుంబానికి రేషన్ పంపిణీ చేయాలని,ప్రతి లబ్ధిదారుని ప్రభుత్వ 60 శాతం సబ్సిడి 30 శాతం బ్యాంకు లోను ఇవ్వటం జరిగిందని తెలిపారు.కేటాయించబడే వాహనాలు 6 సంవత్సరాల తరువాత వాహానం లబ్దిదారుని సొంతం అవుతుందని, ప్రతి వాహానాదారునికి 16 వేలు జీతం ప్రభుత్వమే ఇస్తుందని అయన అన్నారు.

# విశాఖ మ్యూజియం క్యూరేటర్ గా బి. సన్యాసి నాయుడు



విశాఖపట్నం : మహా విశాఖ నగర పాలక సంస్థ కు చెందిన విశాఖ మ్యూజియం క్యూరేటర్ గా డిప్యుటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ బంటు సన్యాసి నాయుడును జివిఎంసి కమిషనర్ నియమించారు. ప్రస్తుతం ఆయన జివిఎంసి పౌర సంబంధాల అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన బుధవారం విశాఖ మ్యూజియం క్యూరేటర్ గా బాధ్యతలు స్వీకరించి మీడియాతో మాట్లాడుతూ, మ్యూజియం కు వచ్చే సందర్శకులకు సదుపాయాలు కల్పించడంతో పాటు మ్యూజియం అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేసారు.

# నేడు కొత్తపెంటలో పైడిమాంబ తీర్థ మహోత్సవం

దేవరాపల్లి : మండలంలోని కొత్తపెంట గ్రామంలో గురువారం గ్రామదేవత పైడిమాంబ అమ్మవారి తీర్థ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో మధ్యాహ్నం రెండు గంటల నుంచి జిల్లా స్థాయి ఎడ్ల పరుగు పందాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు చేతుల మీదుగా బహుమతులు అందజేస్తామన్నారు. అదేవిధంగా బి. కింతాడలో మరిడిమాంబ తీర్థం సందర్భంగా బుధవారం ఎడ్ల పందాలు ప్రదర్శన నిర్వహించారు. గడిచింది గ్రామంలో పరదేశమ్మ తీర్థం సందర్భంగా కబడ్డీ పోటీలు జరిగాయి.

# 60 సంవత్సరాల నిండిన కార్మికులకు ఎటువంటి హామీ ఇవ్వకుండా తొలగించడం అన్యాయం

## జివియంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ముట్టడి కార్యక్రమం




విశాఖపట్నం : 60 సంవత్సరాలు నిండిన కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులను నేటి నుండి నిలుపుదల చేయడం (తొలగించటం) కమిషనర్ ఆర్డర్ కు కార్మికులు ఆందోళన చెందుతూ జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఈ ముట్టడి కార్యక్రమం చేపట్టారు. నగర సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎం.జగ్గు నాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ...60 సంవత్సరాల నిండిన కార్మికులకు ఎటువంటి హామీ ఇవ్వకుండా తొలగించడం అన్యాయం అని అన్నారు అలాగే నేటికీ బకాయి జీతాలు హెల్త్ అలవెన్సులు ఇవ్వక పోవడం దుర్మార్గ మన్నారు. ఎవరైతే 60 సంవత్సరాలు నిండిన వారి బదిలీ గా ఉద్యోగం కోసం అప్లికేషన్ పెట్టు కున్నారు వారి పేర్లు మార్పులు చేయ కుండా ఉపాధి అవకాశం కల్పించకుండా అకస్మాత్తుగా ఈ తొలగింపు కార్యక్రమం మండిపడ్డారు. ఆప్కాస్ పేరుతో అమ్మ ఒడి పథకం అనర్హులుగా గుర్తించారు అని అన్నారు. వెంటనే కార్మికులకు బకాయి జీతాలు ఇవ్వాలని, 60 సంవత్సరాలు నిండిన కార్మికు లను విధుల్లోకి తీసుకోవాలని, అమ్మ ఒడి పథకం అందరికీ ఇవ్వాలని అన్నారు. కమిషనర్ ఏడిసిపి సన్యాసి రావు మాట్లాడుతూ 60 సంవత్సరాలు నిండిన కార్మికులకి జోన్ వన్ జోన్ 6 అనకాపల్లి నుంచి ఇంకా అప్లికేషన్ రానందున మొత్తం అన్ని జోన్ నుంచి అప్లికేషన్ వచ్చిన తర్వాత ఒక కమిటీ వేసి ఫిబ్రవరి ఫస్ట్ వీక్ నాటికి నిర్ధారణ కమిటీ వేసి ఎంక్వైరీ చేసి 60 సంవత్సరాలు నిండిన వారికి, డెత్ పోస్టు వారికి, అనారోగ్యం గురైన మరియు దీర్ఘకాలికంగా సెలవు పెట్టినవారు వారికి, పేరు మార్చుట గురించి పూర్తిస్థాయి కమిటీ రిపోర్ట్ వచ్చిన తర్వాత వాళ్లు వారసులకి ఉపాధి అవకాశం కల్పిస్తామన్నారు. అంతవరకు 60 సంవత్సరాలు నిండిన కార్మికులను తొలగించ కుండా కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. అలాగే వారం సెలవు పూర్తి రోజు ఆదివారం ఇస్తున్నట్టు ప్రకటించారు ప్యాకేజీ కార్మికుల తో సహా నాలుగైదు రోజుల్లో బకాయి జీతాలు ఇస్తామన్నారు. అమ్మ ఒడి పథకం అందరికీ వర్తింపు చేయుటకు ప్రయత్నిస్తామన్నారు. ఈ ముట్టడి కార్యక్రమంలో పి. వెంకట్ రెడ్డి, జి. సుబ్బారావు, ప్రసాదు, వెంకన్న, రామునాయుడు, నూక రాజు, నాగేశ్వరరావు, గొలగాని అప్పారావు, చీర రమణ, ఉరుకుటిరాజు, అప్పల్రాజు, ఆది నారాయణ, గణేష్, నాగరాజు, ఈశ్వరరావు, రత్నం, మీనాక్షి రాణి బోడెమ్మ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## నేడు నిత్యావసర సరుకులు డోర్ డెలివరీ.. సీఎం వైఎస్ జగన్ చేతుల మీదుగా ప్రారంభం

ఇప్పుడు 100 శాతం

నూకలు గతం 25 శాతం -ఇప్పుడు 15 శాతంత

ఇసుక, మట్టి, రాళ్ళు -గతం 0.5 శాతం - ఇప్పుడు 0 శాతం

చెడిపోయిన బియ్యం గింజలు - గతం 3 శాతం, ఇప్పుడు 0.75 శాతం రంగుమారిన బియ్యం గింజలు - గతం 3 శాతం, ఇప్పుడు 0.75 శాతం పరిపక్వం కాని బియ్యం గింజలు - గతం 5 శాతం, ఇప్పుడు 1 శాతం పట్టు తక్కువ బియ్యం - గతం 13 శాతం, ఇప్పుడు 10 శాతం

**ఇంటి వద్దనే రేషన్ డెలివరీ...**

ప్రస్తుత ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌకధరల దుకాణాల ద్వారా సరుకులు పంపిణీ చేయడంలో కొంతమంది దుకాణదారులు సరైన సమయపాలన చేయకపోవడం, సరుకులను సక్రమంగా పంపిణీ చేయకపోవడం, సరుకులను నల్లబజారుకు తరలించడం వంటి వాటి వల్ల కార్డుదారులకు కలుగుతున్న ఇబ్బందుల దృష్ట్యా వారి సౌకర్యం కోసం ముఖ్యంగా వృద్ధులు, రోగులు, వేతనాలు కోల్పోతున్న రోజువారీ కూలీల కోసం ప్రభుత్వం నిత్యావసర సరుకులను మొబైల్ వాహనం ద్వారా ఇంటివద్దకే అందించే విధానం ప్రవేశపెట్టడం జరుగుతుంది.పాత విధానంలో నిత్యావసర సరుకులు పొందాలంటే గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉండడం వల్ల రోజువారీ కూలీలు వేతనాలు కోల్పోయేవారు. కానీ కొత్త విధానంలో కార్డుదారులకు ఇంటి వద్దనే నిత్యావసర సరుకుల పంపిణీ జరగడం వల్ల కూలీ పనులకు వెళ్ళడానికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. గతంలో చౌకదుకాణం ద్వారా పంపిణీ చేయడం వల్ల సరుకుల పరిణామంలో తగ్గుదలపై అనేక ఫిర్యాదులు వచ్చేవి. కానీ కొత్త విధానం ద్వారా కార్డుదారుల సమక్షంలోనే సంచులు తెరిచి, ఖచ్చితమైన తూకంతో సరుకులు పంపిణీ చేయడం జరుగుతుంది

వలంటీర్ వ్యవస్థను ఉపయోగించి కార్డుదారుల ఇంటి వద్దనే ప్రజల సమక్షంలో కార్డుదారుల వేలిముద్రల ద్వారా నాణ్యమైన బియ్యాన్ని, ఖచ్చితమైన తూకంతో తిరిగి ఉపయోగించగలిగే సంచుల ద్వారా పంపిణీ చేయనున్నారు. మొదటిసారి ఈ సంచులను ఉచితంగా ఇవ్వనున్నారు. కల్తీకి ఆస్కారం లేకుండా ప్రతీ బియ్యం బస్తాకూ సీల్ వేయబడి ఉంటుంది, ప్రతీ సంచికీ కూడా యూనిక్ కోడ్ ఉండడం వల్ల ఆన్లైన్ ట్రాకింగ్ చేయబడుతుంది. అన్ని మొబైల్ వాహనాలకూ జిపిఎస్ అమర్చడం వల్ల కార్డుదారులు మొబైల్యాప్ ద్వారా పంపిణీ వివరాలు రియల్టైంలో తెలుసుకోవచ్చు. అంతేకాదు మొబైల్ వాహనం నెలకు సగటున 18 రోజుల పాటు కార్డుదారుల సౌకర్యార్థం సరుకులు పంపిణీ చేయాల్సి ఉంటుంది. అలాగే ప్రతీ రోజూ సగటున 90 కార్డులకు తగ్గకుండా పంపిణీ చేయాల్సి ఉంటుంది. దీనిపై నిరంతరం సోషల్ ఆడిట్ ఉంటుంది. ఎలక్ట్రానిక్ తూకం ద్వారా ఖచ్చితమైన తూకంతో సరుకుల పంపిణీ చేయనున్నారు.

మొబైల్ వాహనం...

బియ్యం, నిత్యావసర సరుకులు కార్డుదారులకు ఇంటివద్దే అందించేందుకు 9,260 మొబైల్ వాహనాలను రూ. 539 కోట్లతో కొనుగోలు చేయడం జరిగింది. ఈ వాహనాలను నిరుద్యోగ యువకులకు ఉపాధిహామీ కింద వివిధ కార్పొరేషన్ల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు సంబంధిత సంస్థల నుంచి 60 శాతం సబ్సిడీ ధరకు ప్రభుత్వం అందించింది. ఒక్కో వాహనం విలువ రూ. 5,81,000, ఇందులో 60 శాతం అనగా ప్రతీ వాహనం మీద రూ. 3,48, 600 సబ్సిడీగా వివిధ వెల్ఫేర్ కార్పొరేషన్ల నుంచి అందించడం జరిగింది. ఈ వాహనాలకు పౌరసరఫరాల సంస్థ ప్రతీ నెలా అద్దె చెల్లిస్తూ ఆరు సంవత్సరాల పాటు వినియోగించుకోనున్నది.

ఎస్టీ కార్పొరేషన్ -- 700 ఎస్సీ కార్పొరేషన్ -- 2,300 బీసీ కార్పొరేషన్ -- 3,800

మైనారిటీస్ కార్పొరేషన్ -- 660 ఈడబ్ల్యూ, ఈబీ కార్పొరేషన్ -- 1,800 మొత్తం మొబైల్ వాహనాలు -- 9,260

5 రకాల బియ్యం కార్డు సంబంధిత సేవలు...

1. కొత్త రైస్ కార్డు 2. రైస్ కార్డు విభజన 3. రైస్ కార్డులో సభ్యుల చేరిక 4. రైస్ కార్డులో సభ్యుల తొలగింపు 5. రైస్ కార్డు అప్పగించుట జూన్, 2020 నుంచి ఇప్పటివరకు ఇచ్చిన రేషన్ కార్డుల వివరాలు కొత్త బియ్యం కార్డులు - 4,93, 422 కొత్త బియ్యం కార్డులలో సభ్యులను చేర్చుట - 17,07,928 కొత్త బియ్యం కార్డ్ను విభజించుట 4,38,013 మొత్తం -- 26,39,363

## 'పింక్ డైమండ్' పిల్ను తోసిపుచ్చిన హైకోర్టు

ప్రధానార్చకులు రమణ దీక్షితులు, అప్పటి ఈవోలు ఐవైఆర్ కృష్ణారావు, ఎల్వీ సుబ్రహ్మణ్యం తదితరులను వ్యక్తిగత హోదాలో ప్రతివాదులుగా చేర్చారు. సాయిరెడ్డి తదితరులను ప్రతివాదులుగా చేర్చడంపై కోర్టు అభ్యంతరం తెలిపింది.

## దేవాలయాలపై దాడులు విగ్రహాల ధ్వంసం వెనుక టీడీపీ కుట్రలు

ఉందని, ఇందులో పాత్రదారులు టీడీపీ, బీజేపీలకు చెందిన కార్యకర్తలేనని ఆధారాలతో సహా బహిర్గతమైందని ఆయన వెల్లడించారు. ఈ విషయంలో చంద్రబాబు తీరు.. జల్లెడ వెళ్లి సూదిని వెక్కిరించినట్లుందని ఎద్దేవా చేశారు. చంద్రబాబు ఆదేశాలతోనే ఈ కుట్ర జరిగిందన్నది బహిరంగ రహస్యమని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనలో ఓ ఎల్లో విలేఖరితో పాటు అచ్చెన్నాయుడు మనుషులు కూడా ఉన్నారని మంత్రి ఆరోపించారు. నిన్న చంద్రబాబు తిరుపతి పార్లమెంటరీ బూత్ కమిటీ జూమ్ మీటింగ్లో చేసిన అనేక విమర్శలకు మంత్రి కౌంటరిచ్చారు. కాగా, ఆలయాల దాడులపై ఇప్పటికే 22 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారని మంత్రి స్పష్టం చేశారు. రేపటి నుంచి ఇంటివద్దకే నిత్యవసరాల పంపిణీ కార్యక్రమం సీఎం చేతుల మీదుగా ప్రారంభం కానుందని వెల్లడించారు. దీన్ని పక్కదారి పట్టించేందుకు చంద్రబాబు రకరకాల కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సీఎం ఢిల్లీ పర్యటనపై అవగాహన లేని లోకేష్ బాబు ఏదేదో ట్వీట్లు పెడుతున్నారని, ఆయన హెరిటేజ్ పాలు కాక అమూల్ పాలు తాగితే తెలివితేటలు వస్తాయని ఎద్దేవా చేశారు. టీడీపీకి బుద్ధి రావాలని శ్రీరాముడిని, నందీశ్వరుడిని ప్రార్థిస్తున్నాని మంత్రి పేర్కొన్నారు.

## క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించండి

నిర్వహించారు.

ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూశాఖ) ధర్మాన కృష్ణదాస్, సీఎస్ ఆదిత్యనాద్ దాస్, సీఎం ముఖ్య సలహాదారు నీలం సాహ్ని, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ నీరబ్ కుమార్ ప్రసాద్, రెవెన్యూశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రజత్ భార్గవ, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి వై. శ్రీలక్ష్మి, రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి వి ఉషారాణి, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ ఎం గిరిజా శంకర్, సర్వే, సెటిల్మెంట్స్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్ సిద్ధార్ధ జైన్ సహా ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

సర్వే సిబ్బందికి శిక్షణ

ఈ సందర్భంగా సమగ్ర సర్వేలో పాల్గొంటున్న సిబ్బందికి పలు దఫాలుగా శిక్షణ ఇస్తున్నట్లు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. 'ఇప్పటికే రెండు స్థాయిల్లో పరీక్షలు నిర్వహించాం.ఇందులో 92శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. మిగిలిన వారికి అవగాహన కల్పించేలా, పరిజ్ఞానం పెంచేలా శిక్షణ ఇస్తున్నాం. ఫిబ్రవరిలో మూడో స్థాయి పరీక్షలు నిర్వహిస్తాం" అని పేర్కొన్నారు. ఇందుకు స్పందనగా.. గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉద్యోగులకు సంబంధిత అంశాలపై సమర్థతను పెంచడానికి అవగాహన, శిక్షణ, పరీక్షలు నిర్వహించాలని సీఎం జగన్ ఆదేశించారు. క్రమం తప్పకుండా ఈ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. సంబంధిత అంశాల్లో పరిజ్ఞానం, సమర్థత పెంచడమే లక్ష్యం కావాలని దిశా నిర్దేశం చేశారు.

రిజిస్ట్రార్ కేంద్రాలుగా సచివాలయాలు

గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కార్యాచరణను అధికారులు ముఖ్యమంత్రికి వివరించగా.. ఒక గ్రామంలో సమగ్ర భూ సర్వే పూర్తైన తర్వాత సంబంధిత గ్రామ సచివాలయంలో రిజిస్ట్రేషన్ సేవలు ప్రారంభం కావాలని సీఎం జగన్ ఆదేశించారు. గ్రామ సచివాలయాల్లోని సిబ్బంది రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో పనితీరును స్వయంగా చూసి నేర్చుకునేలా కార్యాచరణ ఉండాలి. గ్రామ, వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైన తర్వాత ఎప్పటికప్పుడు సిబ్బందికి వచ్చే సందేహాలను నివృత్తి చేయడానికి నిపుణులు, సీనియర్ అధికారులతో కాల్సెంటర్ను ఏర్పాటు చేయాలి. దీనివల్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు లేకుండా నిబంధనల ప్రకారం చేసే అవకాశం సిబ్బందికి ఉంటుంది. ఇప్పటికే ఎక్కడైనా రిజిస్ట్రేషన్ చేసుకునే సదుపాయం ఉంది, ఇదికూడా కొనసాగేలా తగిన చర్యలు తీసుకోవాలి" అని ఆదేశాలు జారీ చేశారు.

## వాల్తేర్ క్లబ్ వివాదంలో సిట్ జోక్యం వద్దు

అవి పూర్తిగా ప్రైవేటు వారికి చెందినవేనంటూ గతంలో రెవెన్యూ అధికారులు వెల్లడించినట్లు నివేదించారు. వాల్తేర్ క్లబ్ భూముల అంశం సిట్ పరిధిలోకి రాదని.. దీనిపై విచారణ చేయడం చట్టవిరుద్ధమని వాదించారు. అయితే క్లబ్ భూములపై విచారణ చేసే అధికారం సిట్కు ఉందని ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపించారు. ఈ అంశంలో పిటిషనర్ వాదనలతో ఏకీభవించిన హైకోర్టు.. వాల్తేర్ క్లబ్ సివిల్ వివాదంలో సిట్ జోక్యం చేసుకోవద్దని ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

### స్వాతంత్ర్య సమరయోధులు

# సర్ధార్ గౌతు లచ్చన్న విగ్రహానికి పాలాభిషేకం

### టీడీపీ, వైసీపీ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు



విశాఖపట్నం : వైసీపీ, టీడీపీ నాయకులు భూ దందాల్లో భాగంగా గతంలో పలాస నియోజకవర్గంలో జరిగిన సంఘటనలపై విశాఖపట్నం ఓబీసీ నాయకులు పల్లి శ్రీనివాసులు నాయుడు అధ్యక్షతన విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా ఓబీసీ మోర్చా నిరసన తెలియజేస్తూ జిల్లా కోర్ట్ జంక్షన్ లో స్వాతంత్ర సమరయోధులు సర్ధార్ గౌతు లచ్చన్న విగ్రహానికి పాలాభిషేకం చేసి మాలధారణ చేసి టీడీపీ, వైసీపీ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఓబీసీ మోర్చా ట్రెజరర్ కంటుబుక్త శ్రీనివాస రావు గారు మాట్లాడుతూ వైసీపీ, టీడీపీ నాయకులు భూ దందాల్లో భాగంగా గతంలో పలాస నియోజకవర్గంలో ఆక్రమణల కోసం మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు సర్ధార్ గౌతు లచ్చన్న గారి విగ్రహాన్ని తొలగించాలని చెప్పిన మంత్రి అప్పలరాజు వ్యాఖ్యలు తదనంతరం బీసీ లను రాజకీయాల్లో ఉపయోగించుకునే టీడీపీ వైఖరి, ఈ రాష్ట్ర ప్రభుత్వం బీసీ మంత్రిచే బీసీ నాయకుడైన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు సర్ధార్ గౌతు లచ్చన్నని విమర్శించే విధానాన్ని బీజేపీ ఓబీసీ మోర్చా ఖండిస్తుంది అని, ఈ ఇరు పార్టీ లు ఒకరికి ఒకరు అవినీతి చేసుకుంటూ, గత టిడిపి నాయకులు దేవాదాయ, ప్రభుత్వ భూములను కబ్జా చేశారని వైసిపి నాయకులు ఆరోపణలు చేస్తే, అలాగే ఇప్పుడు క్వారీలు, ఇళ్ళపట్టాల భూముల కొనుగోలులో అవినీతి జరిగిందని వీరిద్దరూ ప్రజల పన్నుల, ఆస్థుల, భూముల దోపిడి దారులే, తోడు దొంగలే కోపంలో ఇరు పార్టీల నిజస్వరూపాలు బయట పెట్టుకున్నారు. ఇది ప్రజలకు ఎక్కడ తెలిసిపోతుందోనని, వీళ్ళ అవినీతి, అక్రమాలు ఎక్కడ బయటపడతాయోనని మహనీయులు సర్ధార్ గౌతులచ్చన్న పై తప్పుడు వాఖ్యలు చేసి అలజడి సృష్టించి అసలు అవినీతి విషయాల నుంచి ప్రజలను తప్పుదోవ పట్టించారు. వీరు ఒకరిపై ఒకరు చేసుకుంటున్న ఆరోపణలు ఎంక్వైరీ చేయించుకోవాలని డిమాండ్ చేస్తూ, మరోసారి బిసి నాయకుల గురించి వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తే నాయకుల ఇళ్ళ ముట్టడి చేస్తామని హెచ్చరిస్తున్నామని వైసీపీ, టీడీపీ లాలూచీ రాజకీయాల్లో బీసీ ల పట్ల ప్రవర్తిస్తున్న తీరుని ఎండగట్టారు. బేషరతుగా వైసీపీ, టీడీపీ లు ఈ రాష్ట్రంలో బీసీ లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం కన్వీనర్ శ్రీ కొప్పల రామ్ కుమార్ గారు, పళ్ళ జగన్నాథం మరియు బీజేపీ ఓబీసీ మోర్చా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆంగ్ల ఆంధ్ర నిఘంటువు ఆవిష్కరణ

### ఆవిష్కరించిన వీసీ ప్రసాదరెడ్డి



ఆంధ్రాయూనివర్శిటీ : నూతనంగా తీర్చిదిద్దిన ఆంగ్ల ఆంధ్ర నిఘంటువును ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి బుధవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. నగరానికి చెందిన సనపల జీవన్ కుమార్ దీనిని తీర్చిదిద్దారు. తెలుగు భాషలో వినియోగించే అనేక వాడుక పదాలకు దీనిలో స్థానం కల్పించారు. అమెరికా, ఇంగ్లాడులో ఉపయోగించే ఆంగ్ల భాష వ్యావహారిక విధానాలను మిళితం చేస్తూ నూతన నిఘంటువును తీర్చిదిద్దారు.

ఈ సందర్భంగా పుస్తక రచయితను వీసీ ప్రసాద రెడ్డి అభినందించారు.

ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి తెలుగు ప్రజలకు ఉపయుక్తంగా నిత్యం వినియోగించే అనేక వాడుక పదాలకు, మాండలీకాలకు నిఘంటువులో స్థానం కల్పించడం, ఆంగ్ల భాషలో వీటికి సమాన అర్థాలను చూపుతూ తీర్చిదిద్దడం ఎంతో మంచి పరిణామమన్నారు.

# ఆస్తిపన్ను వసూల్లో నిర్లక్ష్యం వద్దు ...



కంచరపాలెం : ఆస్తిపన్ను వసుల్లో జీవీఎంసీ సిబ్బంది నిర్లక్ష్యం వహించవద్దని జీవీఎంసీ జోన్ -4 కమిషనరు పి.సింహచలం స్పష్టం చేశారు. ఈ మేరకు జీవీఎంసీ 50 వ వార్డు పరిధి మాధవధార వద్ద నున్న మాధవ స్వామి కల్యాణ మండపంలో బుధవారం జీవీఎంసీ సిబ్బంది రెవిన్యూ టౌన్ ప్లానింగ్ సెక్రెటరీలకు రెవిన్యూ ఇన్స్పెక్టర్‌లకు కు చైన్మెన్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అదే విధంగా స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా వార్డుల వారీగా పారిశుధ్య పనులను ఆయా వార్డు శనేటరి ఇనస్పెక్టర్ లు నిరంతరం పర్యవేక్షిస్తూ స్వచ్ఛ సర్వేక్షణ్ లో స్థానిక ప్రజలను భాగస్వామ్యం చేయాలని సూచించారు. ప్రజలు ఆస్థి పన్ను సకాలంలో చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ డిసిపి. వి.శిల్ప, డిఇలు, అర్ఓ లు పాల్గొన్నారు.

# నిరీక్షణరావుకి 'అరుదైన గౌరవం'



గాజువాక : విశాఖ గిరిజన ప్రాంతాం పెదబయలు (మండలం) కిముడుపల్లి గ్రామం చెందిన గండేరు నిరీక్షణరావు ఎస్.రంగారావుకి మదర్ థెరిస్సా సొషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ కె.కృష్ణమూర్తి అధ్వర్యంలో 24-1-2020 ఆదివారం విశాఖ లో బివికె కళాశాల వద్ద గ్రంథాలయం లో 2021 సేవా భూషణ్ రాష్ట్ర స్థాయి అవార్డు రిటైర్డ్ (ఐఎఎస్) అధికారి తమర్భ బాబురావు నాయుడు చేతులు మీదుగా 2021 సేవా భూషణ్ అవార్డు అందు కనున్నారు, నిరీక్షణరావు అతి చిన్న వయసు లోనే అందరి దగ్గర మంచి గుర్తింపు పొందారని, నిరీక్షణరావుకి అవార్డు రావడం పట్ల పాడేరు ఐటిడిఎ పిఓ సలీజమలీ వెంక టేశ్వర్లు (ఐఎఎస్) అధికారులు స్నేహితులు అభినందనలు తెలియజేశారు.

# మహిళ అదృశ్యం



నూకతర్నం

మాకవరపాలెం : మాకవరపాలెం మండలం దాలింపేట గ్రామానికి చెందిన వితనాల నూకరత్నం అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు మాకవరపాలెం ఎస్సై కరక రాము తెలిపారు. దాలింపేట గ్రామా నికి చెందిన వితనాల నాగరాజు కుమార్తె నూకరత్నం ఈ నెల 19న మధ్యాహ్నం నుంచి బయటకు వెళ్లి మళ్లీ తిరిగిరాలేదు. దీంతో బంధువులు, తెలిసిన వాళ్ల ఇళ్లలో ఆరా తీసినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం హుండీ లెక్కింపు



విశాఖపట్నం : శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం హుండీ లెక్కింపు శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలోని హుండీలను తేది. 20-01-2021 న తెరచి లెక్కించగా 21 రోజులకు (అనగా తేది. 30-12-2020 నుండి తేది. 20-01-2021 వరకు) హుండీలో వచ్చిన నగదు, బంగారం, వెండి మొదలగు వివరాలు

వివరాలు 1. నగదు హుండీ

: రూ. 42,16,086/ కె.జీలు - గ్రా. మీ.....

2. బంగారం 000-095-000

3. వెండి 001-010-000

పై హుండీల లెక్కింపు కార్యక్రమంలో ఉపకలెక్టర్, కార్యనిర్వాహణాధికారిణియస్.జె. మాధవి, దేవదాయ ధర్మదాయ శాఖ పర్యవేక్షకురాలు కె.ఎల్.సుధారాణి సహాయ కార్య నిర్వాహణాధికారులు పి.రామారావు, పర్యవేక్షకులు ఎన్.వి.వి.ఎస్.ఎస్. ఏ. ఎన్. రాజు, ఎ. త్రిమూర్తులు, పి.శ్రీహరి భావనారాయణ, మేనేజర్, ఆంధ్ర బ్యాంక్ కొత్త రోడ్, విశాఖపట్నం వారు;

వన్ టౌన్ పోలీస్ సిబ్బంది, శ్రీ హరి సేవ, గోపాలపట్నం సభ్యులు, భక్తులు మరియు ఆలయ అర్చక సిబ్బంది మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జీ.కోడూరులో వివేకానంద సేవా సంస్థ సేవా కార్యక్రమాలు

### నిరుపేద కుటుంబాలకు, పారిశుద్ధ్య కార్మికులకు.. నూతన వస్త్రాలు, నిత్యావసర వస్తువులు పంపిణీ



విశాఖపట్నం : వన్టౌన్లో ఉన్న శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ..జీ.కోడూరు గ్రామంలో.. పలు సేవా కార్యక్రమాలు చేపట్టింది. నిరుపేద కుటుంబాలకు, పారిశుధ్య కార్మికులకు.. నిత్యావసర వస్తువులు, నూతన వస్త్రాలు, భోజ నాలు పంపిణీ చేసింది. "మానవ సేవే-మాధవసేవ"గా వివేకానందుని స్ఫూర్తితో.. వివేకానంద సంస్థ..

ప్రతీ ఏడాది జీ.కోడూరు గ్రామంలో నిరు పేదల కోసం సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందని.. మాజీ ఎంపి టిసి శివ సత్యనారాయణ అభినందించారు..

# ఇద్దరు సూపర్‌వైజర్ల నియామకం

కొయ్యూరు : కొయ్యూరు సిడిపిఒ కార్యాలయంలో ఇద్దరు సూపర్‌వైజర్లను నియమించారు. దీంతో మొత్తం ఖాళీలు భర్తీ అయ్యాయి. ఇంత వరకు ఆరు సెక్టార్లకు నలుగురు సూపర్‌వైజర్లు మాత్రమే ఉండేవారు.

అనకా పల్లి నుంచి కె.సునీత, అరకులోయ నుంచి వచ్చిన కె.లలితలు సూపర్‌వైజర్లుగా బాధ్యతలు స్వీకరించారు.

# రహదారి భద్రత అందరికీ రక్ష

### చోడవరం ఎస్ఐ అట్టాడ విభూషణరావు



చోడవరంలో రహదారి భద్రత పై ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్ఐ విభూషణరావు

చోడవరం : రవాణా శాఖ సూచించిన రహదారి భద్రతను వాహనదారులు, పాటించడం వలన అందరికీ రక్షణ ఉంటుందని చోడవరం ఎస్ఐ అట్టాడ విభూషణ రావు అన్నారు. 32వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా చోడవరం పట్టణంలోని ప్రధాన రహదారిలో రహదారి భద్రత పై బుధవారం స్థానిక యువత తో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ విధిగా నియమ నిబంధనలు పాటించాలని, తద్వారా ప్రమాదాలను నివారించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తో పాటు స్థానిక యువత, వాహనదారులు పాల్గొన్నారు.

# కరోనా టీకాతో ఆరోగ్య సమస్యలు రావు

### పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నం : టీకా వేయించు కున్నట్లయితే కరోనా నుండి రక్షణ లభిస్తుందని, ఎటువంటి ఆరోగ్య సమస్యలు రావని పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన పద్మనాభం మండలం వెంకటాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఏర్పాటు చేసిన వాక్సిన్ కేంద్రాన్ని సందర్శించారు.

అంగన్వాడీ, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలతో మాట్లాడి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ పద్మనాభం మండలంలో పని చేసే దాదాపు 200 మంది ఆ: వర్కర్స్, ఏఎన్ఎం, అంగన్వాడీ కార్యకర్తలకు, కరోనా వాక్సిన్ వేస్తున్నట్లు తెలిపారు. టీకా ముందుగా మన అందరికీ వైద్యం చేసే వైద్య సిబ్బంది వినియోగించు కోవాలన్నారు.

రేవిడి పి.హెచ్.సి.ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కార్పొరేట్ ఆస్పత్రిలకు దీటుగా సదుపాయాలను కల్పిస్తున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

### పేద మహిళలంతా ఆర్థికంగా అభివృద్ధి చెందడానికే

# ఇళ్ల పట్టాల పంపిణీ : ఎమ్మెల్యే అధీప్‌రాజ్



సబ్బవరం : మండలంలోని గొర్లివానిపాలెం, చిన గొల్లల పాలెం, తవ్వవాని పాలెం, లగిశెట్టి పాలెం, గాలి భీమవరం, రాయపురం అగ్రహారం గ్రామాల్లో బుధవారం పేద మహిళల ఇళ్ల పట్టాల పంపిణీ ఎమ్మెల్యే అధీప్‌రాజ్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. మేజర్ పంచాయితీలో భాగమైన గొర్లెవానిపాలెంలో 215 పట్టాలకు గాను బుధవారం 75 మంది మహిళలకు ఇళ్ల పట్టాల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధీప్‌రాజ్ మాట్లాడుతూ పేద మహిళలంతా ఆర్థికంగా అభివృద్ధి చెందడానికే నవరత్న పథకాలలో భాగంగా ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని దుయ్య బట్టారు. మన జగనన్న ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చారని అన్నారు. విద్య, ఆరోగ్యం అన్ని రంగాల్లో వైసీపీ ప్రభుత్వం ముందుదన్నారు అలాగే అమ్మఒడి,వృద్ధులకు ఇంటింటి పెంక్షన్, ఇంటింటి రేషన్ కూడా అందిస్తామన్నారు మాది చేతల ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదన్నారు కొలనీలో 20 లక్షల నిధులతో కళ్యాణ మండపం కట్టిస్తామని హామీ ఇచ్చారు ఇచ్చిన ప్లాట్లను అమ్ముకోవదని మీ పిల్లల భవిష్యత్తుకు పనికి వస్తుందన్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో మా పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో సబ్బవరపు ముత్యాలు నాయుడు, ఎస్.నారాయణమూర్తి, బీసీ సెల్ అధ్యక్షుడు కోటాన రాము, గొర్లె ఉమామహేశ్వరరావు, గొర్లె అచ్చింనాయుడు, తుంపాల అప్పారావు, గవర శ్రీను,పళ్ళ కృష్ణ,బంతికోల పద్మ, సబ్బవరపు సత్యనారాయణ (బుజ్జి), సబ్బవరపు నాగ భూషణం, గొర్లె రాజేష్, డి.పద్మ తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### గోప్యత భద్రమేనా?

ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సాప్ తలపెట్టిన కొత్త ప్రైవసీ విధానం ప్రపంచ వ్యాప్తంగా సంచలనం రేపింది. తన ఖాతాదారుల వ్యక్తిగత సమాచారాన్ని మాతృసంస్థ ఫేస్‌బుక్‌తో పంచుకోనున్నట్లు వాట్సాప్ చేసిన ప్రకటన పట్ల దేశ దేశాల్లో తీవ్ర నిరసన వ్యక్తమైంది. జనవరి 4నుంచి అమలయ్యే కొత్త షరతులు, నిబంధనలు ఆమోదించాలంటూ విశ్వవ్యాప్తంగా ఉన్న 200 కోట్ల మంది వినియోగదారులకు బ్లాగ్‌పోస్టులో వాట్సాప్ నోటిఫికేషన్లు పంపింది. ఆ నోటిఫికేషన్‌లో ఫేస్‌బుక్‌తో పంచుకునే సమాచారం విషయంలో చేసిన మార్పులను అంగీకరించాలనీ, లేనట్లయితే ఫిబ్రవరి 8 తర్వాత వాట్సాప్ ఖాతా సస్పెండ్ చేయటమో, తొలగించటమో జరుగుతుందనే హెచ్చరిక చేసింది. దీనిపై వ్యక్తమైన గీవ వ్యతిరేకతతో తాత్కాలికంగా వెనక్కి తగ్గి, మే 15వరకు వాయిదా వేసినా,ఆ మార్గం నుంచి పూర్తిగా వైదొలుగుతున్నట్టు వాట్సాప్ ప్రకటించక పోవటం గమనార్హం.

మెసేజింగ్ యాప్ ఖాతాదారుల్లో ఏర్పడిన భయాందోళనలను దూరం చేసేందుకు సమాచార గోప్యతకు భంగం లేదని వాట్సాప్ ప్రకటించింది. వ్యక్తిగత సమాచారం అంతా సంకేతాల రూపంలో ఉంటుంది కనుక దాని గోప్యతపై అనుమానాలు అక్కరలేదని చెప్పుకొచ్చింది. అయినా మెసేజింగ్ యాప్ వినియోగదారులు ప్రత్యామ్నాయాల వైపు చూడటం పెరిగింది. వాట్సాప్‌కు ప్రతిగా సిగ్నల్, టెలిగ్రాఫ్ యాప్‌ల డౌన్‌లోడ్ గతంలో ఎన్నడూ లేనివిధంగా పెరిగింది. వారం రోజుల్లో వాట్సాప్ డౌన్‌లోడ్‌లు కోటి 27లక్షల నుంచి కోటి ఆరు లక్షలకు పడిపోయాయి. అతిపెద్ద మార్కెట్ అయిన భారత్‌లో వాట్సాప్‌కు 40 కోట్ల ఖాతాదారులున్నారు. వ్యక్తిగత గోప్యతకు ప్రాధాన్యమిచ్చే భారత్‌లో ప్రజల నిరసన సరేసరి, ప్రభుత్వం కూడా వాట్సాప్ నిర్ణయాన్ని ప్రశ్నించింది. వ్యక్తిస్వేచ్ఛకు గోప్యత ప్రతీక అని, దానికి భంగం కలుగటం సహించరానిదని కేంద్రం హితవు పలికింది.

ఇవ్వాళ ఇంటర్నెట్ లేని ప్రపంచాన్ని ఊహించటం కష్టం. ఇంటర్నెట్ అంతగా జన జీవితంతో పెనవేసుకుపోయింది. ట్రాన్స్‌మిషన్ కంట్రోల్ ప్రోటోకాల్ (టీసీపీ), ఇంటర్నెట్ ప్రోటోకాల్ (ఐపీ) ఆధారంగా పనిచేస్తుంది. టీసీపీ- సమాచారాన్ని సరఫరా చేస్తే, ఐపీ- ఇంటర్నెట్‌ను వినియోగించే ప్రతి పరికరాన్ని గుర్తించేలా చేస్తుంది. ఈ విధానం ద్వారా ప్రపంచంలోని కంప్యూటర్లు, సెల్‌ఫోన్లు అనుసంధానమై ఉంటాయి. అంటే మూలంలోనే కేంద్రీకృత అనుసంధానం ఉన్నది. ఈ నేపథ్యంలోనే ఇంటర్నెట్ ఆధారిత మాధ్యమాల్లో సమాచార గోప్యత విషయం మొదటినుంచీ సందేహాస్పదమైనదే!, చర్చనీయాంశమే! అయినప్పటికీ ఏ శాస్త్ర విజ్ఞానం పర్యవసానమైనా దాన్ని ఉపయోగించుకునే తీరుపై ఉంటుంది. డిజిటల్ ప్రపంచం ఇప్పుడిప్పుడే తెరలు తొలగించుకొని ఆవిష్కృతమవుతున్నది. ఈ ప్రారంభ దశలోనే తగు నియంత్రణతోపాటు, ప్రజల హక్కులకు భరోసా ఇవ్వవలసి ఉంటుంది.

# యుద్ధ ప్రతిపాదికిన రోడ్ల మరమత్తులు



అత్యవసర మరమ్మతులు చేపట్టడానికి కోట్లు. అన్ని పనులను 31 కి నాటికి అప్పగించి, 45 రోజుల్లో పనులు పూర్తవుతాయి. ఏ పి ముఖ్యమంత్రి 7600 కిలోమీటర్ల చుట్టూ రహదారుల పునరుద్ధరణను రూ. 2168 కోట్లు, సెస్ మొత్తం నుండి 50% రసీదులు (లీటరు పెట్రోల్ మరియు డీజిల్‌కు రూ. 1 / -). తుఫానులు మరియు భారీ వర్షాల కారణంగా రోడ్లు విస్తృతంగా దెబ్బతిన్నాయి. తుఫానుల కారణంగా దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తును రూ. 200.00 కోట్లు. ఎన్ నిడా సహాయం కోసం రూ .1158.00 కోట్ల అంచనా వ్యయంతో మూలధన పనులు జరుగుతున్నాయి. ఇంకా, నిడా కింద సహాయం తీసుకొని రూ .500.00 కోట్ల వ్యయంతో రాబ్స్‌తో సహ కొనసాగుతున్న వంతెన పనులన్నీ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించరన్నారు న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆర్థిక సహాయంతో రూ .6400 కోట్లు. జిల్లా ప్రధాన కార్యాలయం నుండి ప్రధాన కార్యాలయానికి డబుల్ లేన్ కనెక్టివిటీని అందించడానికి పై ప్రాజెక్టుల ఉద్దేశ్యం అన్నారు . మండల ప్రధాన కార్యాలయం ప్రక్కనే ఉన్న మండల ప్రధాన కార్యాలయానికి .ఈ ప్రాజెక్టుల ప్రకారం, 3100 కిలోమీటర్ల రహదారులను వెడల్పు చేయడం మరియు నిర్మాణం / పునర్నిర్మాణం 479 వంతెనలు. 1243 కిలోమీటర్ల రహదారుల అభివృద్ధికి రూ .2978 కోట్లకు మొదటి దశ పనులకు మండల పరిపాలనా అనుమతి లభించింది. రివర్స్ టెండరింగ్ విధానాన్ని ఉపయోగించి %వజూతీశీ- ఙబతీవ.స్త్రశీజ.ఱఅ% ద్వారా జ్యుడీషియల్ ప్రివ్యూ తర్వాత టెండర్లు ఆహ్వానించబడ్డాయి. రివర్స్ టెండరింగ్ ప్రక్రియ వల్ల రూ .85.43 కోట్లు ఆదా అవుతోంది. 1 వ దశ పనులు ఫిబ్రవరి 2021 నెలలో గ్రౌండ్ చేయబడతాయి. 2 వ దశ పనుల తయారీ పూర్తయ్యే దశలో ఉంది. ప్రాజెక్ట్ ఈ రెండు ప్రాజెక్టులు సామాజిక ఆర్థిక కేంద్రాలకు చలనశీలత మరియు కనెక్టివిటీని మెరుగుపరుస్తాయి, రవాణా సామర్థ్యాన్ని మెరుగుపరుస్తాయి, రహదారి భద్రత మరియు స్వారీ నాణ్యతను మెరుగుపరుస్తాయి మరియు రహదారి వినియోగదారులకు అన్ని వాతావరణ కనెక్టివిటీని అందిస్తాయి.

రూ.12 వేల కోట్లతో కొత్త రహదారులు ..

ఆర్ అండ్ బీకి సంబంధించి 31 ఎన్‌హెచ్ (నేషనల్ హైవే) ప్రాజెక్టులు ఉన్నాయి. రూ.9,571 కోట్ల ఖర్చుతో 915 కిలోమీటర్ల మేర రోడ్లు నిర్మిస్తున్నారు. వీలైనంత త్వరగా ఇందుకు సంబంధించి భూ సేకరణ పూర్తి చేయాలి. సుమారు రూ.12 వేల కోట్లతో కొత్త రోడ్ల పనులు మంజూరయ్యాయి. వీటికి సంబంధించి కూడా భూ సేకరణపై దృష్టి పెట్టాలి. నిర్ణయించిన తేదీ నుంచి 270 రోజుల్లోపు భూములను కాంట్రాక్టర్‌కు అప్పగించకపోతే కాంట్రాక్టరు డీస్కోపింగ్ (రేటు పెంచండని)కు అడిగే అవకాశం ఉంటుంది.

ఎంపీఎఫ్‌సీల నిర్మాణానికి భూముల గుర్తింపు

బహుళ ప్రయోజన సౌకర్యాల కేంద్రాల (ఎంపీఎఫ్‌సీ %- మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్స్) కోసం ఆర్బీకేల సమీపంలో అర ఎకరా నుంచి ఒక ఎకరం వరకు స్థలం కావాలి. గోదాములు, శీతల గిడ్డంగులు, వ్యవసాయ ఉత్పత్తులను ఆరబెట్టడానికి అవసరమైన వేదిక (డ్రైయింగ్ ప్లాట్‌ఫాం), వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ కేంద్రాలు (కలెక్షన్ సెంటర్లు), ప్రాథమికంగా శుద్ధిచేసే పరికరాలు (ప్రైమరీ ప్రాసెసింగ్ ఎక్విప్‌మెంట్), అస్సెయింగ్ ఎక్విప్‌మెంట్ (పరీక్షించే పరికరాలు), సేకరణ పరికరాలు (ప్రొక్యూర్‌మెంట్ అక్విప్‌మెంట్) తదితర సదుపాయాల కోసం భూములు కావాలయన్నారు .అనంతరం ముఖ్య కార్యదర్శి ఆర్ అండ్ బి శాఖఎం టి కృష్ణబాబు మాట్లాడారు .రూ 9500 కోట్ల ప్రాజెక్టులు భూ సమీకరణ ఆగిపోయిందన్నారు .అనకాపల్లి ఆనందపురం జాతీయ రహదారి 52 కిలోమీటర్లు ,మూడు కిలోమీటర్లు మినహా పనులు పూర్తి అయ్యాయని ,

ఆ మూడు కిలోమీటర్లు భూ పరమైన సమస్యలు త్వరలో పరిష్కారం అవుతున్నాయన్నారు .

విజయనగరం నుంచి పాడేరు కలుపుతూ రాజమండ్రి వరకు ఒక రహదారి,విశాఖ నుంచి రాయపూర్ కి మరో రహదారి నిర్మాణం ప్రణాళిక సిద్ధం చేసామన్నారు .ఈ సమీక్షల్లో వివిధ అంశాలపై ఆదేశాలు, సూచనలు చేసారు . కార్యక్రమంలో వివిధ జిల్లాల రహదారుల శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు .

# అయోధ్యరామమందిర నిర్మాణానికి నిధి సమర్పణ



గాజువాక: అయోధ్యరామ మందిర నిర్మాణానికి పలువురు నిధి సమర్పణ చేసారు. గాజువాక బిజేపి కన్వీర్ డా. కర్ణరెండ్డి నర్శింగరావు ఆద్వర్యంలో 72వ వార్డు పాత కర్ణవానిపాలెంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో 73వ వార్డు బిజేపీ ఉపాధ్యక్షుడు మారిశెట్టి వెంకటరమణ ఆయోధ్యలోని రామ మందిర నిర్మాణంనకు రూ.20వేలు విరాళం అందజేసారు. 20వేల2రు చెక్కును కె.ఎన్.ఆర్‌కు అందజేసి రసీదును పొందారు. అలాగే సలాది వెంకటరమణ, రూ.1000, సిరసపల్లి అప్పారావు రూ.1000, సి.హెచ్.రమేష్ రూ.1000 నిధిని సమర్పించారు. ఈ సంధర్బంగా కె.ఎన్.ఆర్ మాట్లాడుతూ అయోధ్యరామాలయ నిర్మాణానికి స్వఛ్ఛందంగా నిధిని సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు గోలి శంకరావు, సిరసపల్లినూకరాజు, పుష్పలత, కొండలరావు, కె. సత్యన్నారాయణ, నాగేశ్వరరావు, డి.వి.రమణ, రామస్వామి, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఎమిలీ జ్వాలా జన్మదిన వేడుకలు



గాజువాక: ఎమ్మెల్యే నాగిరెడ్డి కోడలు, నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ సతీమణి,75వ వార్డ్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిని తిప్పల ఎమిలీ జ్వాలా జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఎమిలీ జ్వాలా నివాసంలో పార్టీ అభిమానులు, నియోజక వర్గ మహిళలు పెద్దఎత్తున చేరుకొని పుష్పగుచ్చలు ఇచ్చి కేకలు కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దేవన్ రెడ్డి మాట్లాడుతూ జ్వాలా ఇటువంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. జ్వాలా తన జీవిత భాగస్వామిగా రావడం తన అదృష్టంగా భవిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు రమణ, గొందేశీ శ్రీనివాసరెడ్డి (బుజ్జి), కొయ్యి భారతీ, మంత్రి మంజుల, మీరా, సంపంగి ఈశ్వరరావు, రాజా తదితరులు పాల్గొన్నారు.

## కవి సమయం

### స్నేహితుడు

నా స్నేహితుడు వరం
మూడ్ ఎప్పుడూ గరం గరం
గర్ల్‌ఫ్రెండ్‌తో ఆడుతుంటాడు సరసం
చదువంటే విరసం
నచ్చిన వంటకం పాయసం
ఎప్పుడూ చెప్పించుకుంటాడు జోస్యం
బలాదూర్ గా తిరగడం ఇష్టం
తెస్తాడు ఇంటికెంతో కష్టం
చేసిన ప్రతీ వ్యాపారంలో నష్టం
ఏ పనికి వుండకూడదు ఇష్టం

...కవితా రచన
సి.ప్రతాప్

## పంచాంగం

| మాసం : పుష్య ; తిథి : అష్టమి మ.3.26; అశ్విని మ.3.40; వ.ఉ.11.15ల 1.00; వ.రా.2.18ల 4.04. | గురువారం 21 -01-2021 |
|---|---|

a **మేషం** : దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. ఉపాధ్యాయులకు యాజమాన్యం ఒత్తిడి అధికం. ప్రముఖుల సహ కారంతో ఒక వ్యవహారం సానుకూలమవుతుంది. ప్రింటింగ్ రంగాల వారికి బకాయిలు వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. కష్ట సమయంలో మిత్రులు అండగా నిలుస్తారు. ముఖ్యుల కోసం షాపింగ్ చేస్తారు. వృత్తులు వారికి సామాన్యం.

b **వృషభం** : నిరుద్యోగులు, వృత్తులు, ప్రింటింగ్ రంగాల వారికి ఆశాజనకం. మీ శ్రీమతి వైఖరి ఆగ్రహం కలిగిస్తుంది. మీ సోదరుల తీరు మీకెంతో మనస్తాపం కలిగిస్తుంది. ఆకస్మికంగా ప్రయాణం చేయవలసి వస్తుంది. ఆత్మీయులకు, చిన్నారులకు విలువైన కానుకలందిస్తారు. వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్సలు పూర్తి చేస్తారు.

c **మిథునం** : కొంతమంది మీ వ్యాఖ్యలను అపార్థం చేసుకుంటారు. ఎంతో శ్రమించిన మీదట గాని అనుకున్న పనులు పూర్తి కావు. స్త్రీలు అభిప్రాయాలకు ఆమోదం లభించదు. నిరుద్యోగులకు బోనస్ ప్రకటనల పట్ల అప్రమత్తత చాలా అవసరం.

d **కర్కాటకం** : విద్యార్థులు ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులెదుర్కోవలసి వస్తుంది. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి అన్ని విధాలా యోగదాయకమైన కాలం. రాజకీయ నాయకులు తరచూ సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. పండ్లు, పూల, కొబ్బరి వ్యాపారులకు అనుకూలమైన కాలం.

e **సింహం** : ఒక వ్యవహారం నిమిత్తం ప్లీడర్లతో సంప్రదింపులు జరుపుతారు. ఉద్యోగంలో శ్రమకు నైపుణ్యతకు మంచి గుర్తింపు లభిస్తుంది. పత్రిక, ప్రైవేటు సంస్థలలోని వారికి మార్పులు అనుకూలిస్తాయి. కుటుంబీకుల మధ్య ఆసక్తిరకమైన విషయాలు చర్చకు వస్తాయి. అనుకున్న పనులు కాస్త ఆలస్యమైనా కంగారు పడకండి.

f **కన్య** : భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. స్త్రీలతో సంభాషించేటపుడు ఓర్పు, సంయమనం పాటించండి. బ్యాంకింగ్ వ్యవహారాలలో మెళకువ అవసరం.

g **తుల** : మీ కావలసిన వస్తువులు లేక పత్రాలు కనిపించకుండా పోయే ఆస్కారం ఉంది. స్త్రీలకు ఆరోగ్యంలో చికాకులు తప్పవు మెళకువ వహించండి. మీ వ్యక్తిగత భావాలకు మంచి స్ఫురణ లభిస్తుంది. ఫాన్సీ, కిళ్ళీ, కిరాణా రంగాలలో వారికి అనుకూలం. ఐరన్, సిమెంటు, కలప, ఇనుము, ఇసుక, ఇటుక వ్యాపారస్తులకు లాభదాయకం.

h **వృశ్చికం** : నిరుద్యోగులకు బోగస్ ప్రకటనల పట్ల అప్రమత్తత అవసరం. సాంఘిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఒక ప్రకటన మీకు ఎంతో ఆందోళన కలిగిస్తుంది. క్రీడల పట్ల ఆసక్తి పెరుగును. మీ శ్రమకుతగిన ప్రతిఫలం కానవస్తుంది. ఉద్యోగస్తులకు అధికారులతో అవగాహన లోపం, తోటివారి సహకారం లభిస్తుంది.

i **ధనుస్సు** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాలకు ప్రోత్సాహం లభిస్తుంది. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. కొత్త ఆదాయ మార్గాలు అన్వేషిస్తారు. విలువైన వస్తువులపై దృష్టి సారిస్తారు. వృత్తి విద్యా కోర్సులో రాణిస్తారు. మిమ్మల్ని తక్కువ అంచనావేసే వారు మీ సహాయం అర్థిస్తారు. బంగారం, వెండి, లోహ రంగాలలో వారికి మందకొడిగా వుండగలదు.


j **మకరం** : దేవాలయ, విద్యాసంస్థలకు దాన ధర్మాలు చేయుట వలన మీ కీర్తి ప్రతిష్ఠలు ఇనుమడిస్తాయి. ప్రముఖులకు కానుకలు, శుభా కాంక్షలందించి వారిని ప్రసన్నం చేసుకుంటారు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. విద్యార్థులకు నిరుత్సాహం కానవస్తుంది. వాహనం నడుపునపుడు మెలకువ, ఏకాగ్రత చాలా అవసరం.

k **కుంభం** : ఆర్థిక పరిస్థితి ప్రోత్సహకరంగా ఉంటుంది. షేర్ వ్యాపారస్తులకు ప్రోత్సాహం కానవచ్చును. పదవీ స్వీకారాలకు, వృత్తివ్యాపారాల్లో కొత్త వ్యూహాలు అమలుకు అనుకూలమైన రోజు. వ్యవసాయ, ఎగుమతి, దిగుమతులు లాభిస్తాయి. ఒక కార్యం నిమిత్తం దూర ప్రయాణం చేయవలసివస్తుంది. పాత రుణాలు తీరుస్తారు.

L **మీనం** : పాత మిత్రుల కలయిక సంతృప్తినిస్తుంది. తలపెట్టిన పనులలో విఘ్నాలు, చీటికి మాటికి అసహనం ఎదుర్కొంటారు. మీ జీవిత భాగస్వామి సలహా పాటిస్తారు. వస్త్రాలు, విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. దైవ కార్యక్రమాలలో పాల్గొంటారు.

# శ్రీరామచంద్రుడు.. సాక్షాత్తు దేవుడే!

## సంకీర్తన



రాముడు చెడ్డవాడంటూ ఇటీవల కాలంలో కొందరు కొన్ని వితండవాదాలు లేవదీస్తున్నారు. రాముడే కాదు లక్ష్మణుడూ అలాంటివాడేనని కూడా దబాయిస్తున్నారు. రాముడు మంచివాడైతే సీతాదేవిని అడవులెకందుకు పంపించాడని ప్రశ్నకూడా వేస్తున్నారు. వాటన్నిటికీ సమాధానమే ఈ ప్రయత్నం. వాల్మీకిని రామాయణం రాయమని ప్రోత్సహించడానికి వస్తాడు నారదుడు. పంపా తీరంలోని వనంలో హనుమంతుడినిచూసి, ఆయన మాటపై గౌరవంవుంచి, సుగ్రీవుడితో స్నేహంచేసాడు రాముడు. తనకథ, సీత వృత్తాంతం మొత్తం ఆయనకు చెప్పాడు. చెప్పిన తర్వాత, సుగ్రీవుడు రాముడితో అగ్ని సాక్షిగా స్నేహితులయ్యారు. రాముడు వానరుడితో స్నేహం చేశాడంటే అది అతడి సౌశీల్యాతిశయం గురించి చెప్పడమే. గుహుడు హీన జాతి వాడైనా, పురుషుడైనందున అతనితో స్నేహం చేసినందువల్ల రాముడి సౌశీల్యం చెప్పడం జరిగింది. హీన స్త్రీ అయిన శబరితో స్నేహం చేయడంవల్ల రాముడు మిక్కిలి సౌశీల్య వంతుడయ్యాడు. వానరుడైన సుగ్రీవుడితో స్నేహమంటే మీదుమిక్కిలి సౌశీల్యం చూపడం జరిగింది. శ్రీరామ చంద్రుడు ప్రశస్తమైన ధర్మజ్ఞానం గలవాడు. చేసిన ప్రతిజ్ఞ తప్పనివాడు. దానధర్మాలు, స్వాశ్రీతరక్షణ వల్ల లభించినయశస్సు, శత్రువులను అణచినందున వచ్చిన కీర్తిగలవాడు. సర్వజ్ఞుడు. బ్రహ్మజ్ఞాన సంపన్నుడు. ఆత్మతత్వం ఎరిగినవాడు. విష్ణువుతో సమానుడు. లోకాలను పాలించ సమర్థుడు. ప్రాణికోటిని రక్షించాలన్న కోరికున్న వాడు. ధర్మాన్ని తానాచరిస్తూ, ఇతరులతో ఆచరిం పచేసేవాడు. అలా వచ్చిన నారదుడిని, గుణవంతుడు, అతివీర్యవం తుడు, ధర్మజ్ఞుడు, కృతజ్ఞుడు, సత్యశీలుడు, సమర్థుడు, నిశ్చలసంకల్పుడు, సదాచార సంపన్నుడు, సమస్త ప్రాణులకు మేలు చేయాలన్న కోరి కున్నవాడు, విద్వాంసుడు, ప్రియదర్శ నుడు, ఆత్మ వంతుడు, కోపాన్ని స్వాధీనంలో వుంచుకున్న వాడు, ఆశ్చర్యకరమైన కాంతిగల వాడు, అసూయ లేనివాడు, రణరంగంలో దేవదానవులను గడ-గడలాడించ గలవాడు ఎవరైనా వున్నారా ఈ భూలోకంలో? అని పదహారు ప్రశ్నలు వేస్తాడు వాల్మీకి. నారదుడు ఆ ప్రశ్నలకు సమాధానం చెప్తాడు. బాల్యంలోనే శ్రీరాముడు గుహుడు లాంటి (నీచ) జాతి వారితో సహవాసం చేయడంతో, ఆయన గుణ వంతుడు అయ్యాడు. తాటకాది రాక్షసులను చంపి వీర్యవంతుడు అయ్యాడు. గురువాజ్ఞ మీరక పోవడం-జనకాజ్ఞ జవదాటక పోవడం-పరశు రాముడిని చంపక పోవడం లాంటివి ఆయన ధర్మజ్ఞుడు అని తెలుపుతాయి. అయోధ్య కాండ వృత్తాంతమంతా శ్రీరాముడిని సత్యవాది గా-దృఢవ్రతుడిగా - సచ్ఛరిత్రుడుగా తెలుపుతుంది. విభీషణ శర ణాగతి ద్వారా రాముడి ఆత్మవంతుడి లక్షణాన్ని బయటపెడుతుంది. ఇంద్రజిత్తుపై కోపించక పోవడం, చేజిక్కిన రావణుడిని విడిచిపెట్టడం, రాముడి జితక్రోధత్వాన్ని తెలుపుతుంది. విరోధైన రావణుడిని మెచ్చు కోవడమంటే రాముడికి అసూయలేదనే కదా. ఇలానే రాముడు కాంతియుక్తుడనీ-భయం కరుడనీ పలు సందర్భాల్లో అర్థమవుతుంది.

వాల్మీకి శ్లాఘించిన గుణాలు అసమానమైనవి. ఒక్కో గుణంలో అంతర్లీనంగా ఇంకొన్ని వుండడంతో అవి అనేకమయ్యాయి.

మనుష్యమాత్రులందు ఇవి కనపడవు. ఇట్టి సుగుణ సంపత్తికలవాడు, ఇక్ష్వాకుల మహారాజు వంశంలో, రామా రామా రామా, అని లోకులు పొగిడే రామచంద్రమూర్తి అనే పేరుగలాయన మాత్రమే. అతివీర్యవంతుడాయన. అసమానమైన-వివిధమైన-విచిత్రమైన శక్తిగలవాడు. సర్వం తెలిసిన వాడు. నీతే ప్రధానం ఆయనకు. పరులకు హితమైన, ప్రియమైన మాటలు చెప్తాడు. శ్రీమంతుడు. ఎవరిపై శత్రు భావం లేకపోయినా, తనను ఆశ్రయించిన వారిని ద్వేషిస్తే, వారిని నాశనం చేసే వాడు. ఎత్తైన మూపురాలున్నవాడు.

# దేవరాపల్లిలో కోవిడ్ వ్యాక్సినేషన్ ప్రారంభం



దేవరాపల్లి : స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో మొదటి విడత కరోనా వ్యాక్సిన్ ను బుధవారం ప్రారంభించారు. ముందుగా వేచలం పీ హెచ్ సి పరిధిలోని 50 మందికి వ్యాక్సినేషన్ అందించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా క్షయ నివారణ అధికారి ఎన్. వసుంధర పరిశీలించారు. తొలి టీకా వేచలం పీ హెచ్ సి ఎంపి హెచ్ వో శంకర్రావుకు వేసారు. ఈ సందర్భంగా వసుంధర మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ వేయించుకోవడానికి ముందుకు రావాలన్నారు అనంతరం ప్రజల్లో ఉన్న అపోహలను నివృత్తి చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జె. రమేష్ బాబు, ఎంపీడీవో సిహెచ్. సుబ్బలక్ష్మి,మాజీ ఎంపిపి కిల పర్తి భాస్కర రావు, వేచలం,దేవరాపల్లి, పినకోట, పి.హెచ్.సి ల వైద్యాధికారులు ఎస్. లలిత, బి.హారిక, ఏ సుష్మాకళ్యాణి,బి.రాజేష్ కుమార్,డి. గోవిందరెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థానం కార్యనిర్వాహణాధికారి క్వార్టర్స్ ను
## ప్రారంభించిన ఎమ్మెల్యే పర్వత



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం స్థానిక శ్రీ సత్యదేవ జూనియర్ కళాశాల వద్ద దేవస్థానం కార్యనిర్వ హణాధికారి నివాసం కొరకు నూతనంగా నిర్మించిన క్వార్టర్స్ ను బుధవారం ఉదయం ప్రత్తిపాడు నియోజక వర్గం శాసనసభ్యులు పర్వత. పూర్ణచంద్ర ప్రసాద్ చేతుల మీదగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ ఐ.వి.రోహిత్ మరియు దేవస్థానం అధికారులు,దేవస్థానం పాలక మండలి సభ్యులు, స్థానిక ఎస్సై రవికుమార్, అడిషనల్ ఎస్సై అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ సమాజంలో విశాఖ డైరీ వైస్ చైర్మన్
## ఆనంద్‌కుమార్ జన్మదిన వేడుకలు



ప్రేమ సమాజం నిర్వాహకులు రాజు చేతుల మీదగా
పిల్లలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న విశాఖ డైరీ అధికారులు

చోడవరం : చోడవరం పట్టణంలోని ప్రేమ సమాజం లో విశాఖ డైరీ వైస్ చైర్మన్ ఆనంద్ కుమార్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగింది. విశాఖ డైరీ డైరెక్టర్ దాడి గంగరాజు ఆధ్వర్యంలో గ్రామ సమాజంలోని వృద్ధులు, పిల్లల సమక్షంలో నిర్వాహకుల చేతుల మీదగా పుట్టినరోజు కేకును కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం వృద్ధులు పిల్లలకు బట్టలు పంపిణీ నిర్వహించి రాత్రి ప్రేమ సమాజం లోని పిల్లలు, వృద్ధులకు విందు ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో...

చోడవరం యూనిట్ అసిస్టెంట్ మేనేజర్ రాము, దాడి పవన్, సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# గెలుపొందిన విజేతలుకు బహుమతులు అందజేత



పరవాడ : పరవాడ మండలం పెదముషిడివాడ లో శ్రీ రాముల వారి తీర్థం సందర్భంగా పెదముషీడివాడ సర్పంచి అభ్యర్థి బలిరెడ్డి అప్పారావు యువతలోని క్రీడలను ప్రోత్సహిస్తూ ప్రారంభించిన వాలీ బాల్ టోర్నమెంటు విజయవంతంగా జరుపబడ్డాయి. శ్రీ రాముల తీర్థ మహోత్సవం సందర్భంగా మంగళవారం రామాలయం దగ్గర విజేతలకు మొదటి బహుమతిగా 5000, లను 6స్టార్స్ యూత్ పెదముషిడివాడ వారికి, రెండవ బహుమతిగా3000, వేణు గోపాల యూత్ పెదముషిడివాడ వారికి, మూడవ బహుమతిగా 2000, గండివానిపాలెం విజేతలకు బలిరెడ్డి అప్పారావు చేతులమీదుగా అందజేసారు. అనంతరము అయన మాట్లడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీర దృఢత్వాన్ని పెపోదించుకోవడానికి ఏంతగానో తొడ్పడు తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బందం వెంకటరమణ,యమ్ కిరణ్ చంద్ ,కలవలపల్లి సత్యనారాయణ,బలిరెడ్డి అప్పారావు గ్రామ ప్రజలు, యువత తథితర్లు పాల్గోన్నారు.

# రహదారి భద్రత మనందరి బాధ్యత




అచ్యుతాపురం : రహదారి భద్రత మనందరి బాధ్యతని ఎస్ఐ జి లక్ష్మణరావు అన్నారు . బుధవారం మండల కేంద్రమైన అచ్యుతాపురంలో రహదారి భద్రత వారోత్సవాలలో బాగంగా పోలీసులు, ప్రశాంతి విద్యాసంస్థల ఎన్ఎస్ఎస్, ఎన్ సిసి విద్యార్థులు వాకత్తాన్ నిర్వహించారు. ర్యాలీ నిర్వహించి నాలుగు రోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడి రహదారి భద్రత పై నినాదాలు చేస్తూ అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంతి విద్యాసంస్థల అధినేత ధర్మిరెడ్డి ప్రసాద్, వైసిపి నాయకులు కూంద్రపు వెంకునాయుడు, పూడి మడక టిడిపి నాయకులు వాసుపల్లి అప్పారావు, ఉమ్మిడి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీలోకి భీంపోలు ఎంపీటీసి రెబల్ అభ్యర్థి



అనంతగిరి : మండలంలోని భీంపోలు ఎంపిటిసి ప్రాదేశిక నియోజకవర్గానికి ఇటీవల వైసిపి రెబల్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన వీరమల్ల ఈశ్వరరావు తన అనుచరులతో తిరిగి వైసిపిలోకి చేరారు .స్థానిక ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ సమక్షంలో ఇద్దరు మాజీ సర్పంచులు ఐదుగురు సభ్యులతో పాటు సుమారు వంద మంది అనుచరులతో అనంతగిరి మండల కేంద్రంలో వైసీపీ పార్టీలోకి చేరారు. కొన్ని షరతులు తో తాను తిరిగి పార్టీలోకి వచ్చినట్లు ఈశ్వరరావు తెలిపారు.

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తమ అందరి నిర్ణయం మేరకు సూచిం చిన అభ్యర్థులకే టికెట్ ఇస్తామని ఎమ్మెల్యే పాల్గుణ మండల పార్టీ అధ్యక్షులు శెట్టి ఆనంద్, హామీ ఇవ్వడంతో పార్టీలో చేరానని మా సూచన మేరకు అభ్యర్థికి బి,ఫారం ఇచ్చి నట్లయిన గెలిపించి తీసుకు వస్తాను అని ఆయన అన్నారు.

నాయకులు కార్యకర్తలు సమన్వ యంతో పని చేయాలని ఎమ్మెల్యే వారికి సూచిం చారు. అన్నివిధాలుగా కార్యకర్తలకు అండగా ఉంటానని శాసనసభ్యులు భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కొర్ర సూర్యనారాయణ ,స్వామి, భీమవరం గంగులు, మిథుల వీరమల్ల శ్రీదేవి సార బిమ్మాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ మత్స్యకార
## ప్రమాద భీమా పరిహారం అందజేసిన మంత్రి అవంతీ



భీమునిపట్నం: సముద్రంలో చేపల వేటకు వెళ్లి మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు బాధితు కుటుంబ సభ్యులకు సితమ్మధార లోని మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద వై ఎస్ ఆర్ మత్స్య కార ప్రమాద భీమ పరిహారం పథకంలో భాగంగా10 లక్షల రూపాయల సంబంధించిన ప్రొసీడింగ్స్ ను రాష్ట్ర పర్యాటక, శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అందచేసారు. భీమిలి నియోజకవర్గంలో పరిధిలోని ఆగస్ట్ 2020 లో సముద్రంలో చేపల వేటకు వెళ్లి.ఇద్దరు మత్స్యకారులు సముద్ర ప్రమాదంలో మృతి చెందారు.

నియోజకవర్గంలోని బోయవీధికి చెందిన. సురివిన. వీరరాజు, అలాగే చేపలుప్పాడ కు చెందిన కూర్మదాస్ నర్సింగ్, కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో ఎప్పుడు లేని విధంగా ఇంత తొందరగా పరిహారం అంధించటం సీఎం జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోనే జరుగుతుందని మంత్రి తెలిపారు. పార్టీ పరంగా కూడా కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఫిషరీస్ అసిస్టెంట్ అనూష, 4వార్డ్ కార్పొరేట ర్ అభ్యర్థి కొండబాబు, 3 వార్డు వై యస్ ఆర్ సీపీ మత్స్యకార నాయకులు మైలపల్లి. షణ్ముఖ రావు , ఆల్లిపిల్లి నర్సింగరావు, కదిరి ఎల్లాజి, వాసుపల్లి కొండబాబు, పార్టీ నాయకులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ అమ్మవారి 'సింహద్వారం' 'పాదపద్మములు' ప్రారంభోత్సవానికి తరలిరండి



యం.అప్పారావు(ఫైల్ ఫోటో)

ములగాడ : మల్కాపురం గ్రామ ప్రజల ఆరాధ్యదేవత శ్రీశ్రీశ్రీ మరిడిమాంభ అమ్మవారి "సింహద్వారం", "పాద పద్మములు" ప్రారంభోత్సవానికి భక్తులు, పారిశ్రామిక ప్రాంత వాసులు తరలిరావాలని ప్రముఖ కాంట్రాక్టర్, 61వ వార్డు టిడిపి సీనియర్ నేత, నిర్మాణ దాత ములంపాక అప్పారావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 22వ తేదీ శుక్రవారం పశ్చిమ తెదేపా ఎమ్మెల్యే గణబాబు చేతులుమీదుగా ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. కీ.శే.లు ములంపాక అప్పచ్చిపాత్రుడు, సతీమణి యల్లయ్యమ్మ జ్ఞాపకార్థం" సింహద్వారం"ను, కీ.శే.లు సత్యాల మాకయ్యపాత్రుడు, సతీమణి గంగమ్మ, ఉషామ్మల జ్ఞాపకార్థం అమ్మవారి పాదపద్మములను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీనికి నిర్మాణదాతులు సత్యాల మాకయ్యపాత్రుడు కుటుంబసభ్యులని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అమ్మవారి భక్తులు, పరిసర ప్రాంత వాసులు తరలిరావాలని, అమ్మవారి ఆశీస్సులు పొందాలని యం. అప్పారావు కోరారు.

# ఐద్వా క్యాలెండర్ ఆవిష్కరణ



పెద్దాపురం : అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ప్రచురించిన 2021 క్యాలెండర్ ను సబ్ రిజిస్టార్ వి.లక్ష్మి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహిళల సమస్యలపై పోరాటంతో పాటుగా మహిళా విజయాలపై క్యాలెండర్ ద్వారా ప్రచారం చేయడం మంచి పరిణామం అన్నారు. సామాజిక అంశాల్ని క్యాలెండర్ లో చూపించడం సంతోషదాయకమన్నారు. ఐద్వా కార్యదర్శి కూనిరెడ్డి అరుణ మాట్లాడుతూ మహిళలు ఎదుర్కోంటున్న అనేక సమస్యలపై ఐద్వా నిరంతరం పోరాటం నిర్వహిస్తుందని అన్నారు. ఎక్కడ మహిళా సమస్య ఉన్నా అక్కడ ఐద్వా స్పందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా అద్యక్షురాలు యాసలపు అనంతలక్ష్మి, రొంగల సుబ్బలక్ష్మి, స్నేహలత తదితరులు పాల్గోన్నారు.

# ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి



అచ్యుతాపురం : రామాలయం అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరక్టర్ వడిశల శ్రీనివాసరావు ,కర్రి అప్పారావు కర్రి వెంకటరమణ అన్నారు. బుధవారం మండలంలో చోడపల్లి గ్రామ రామలయ నూతన కమిటి 10 సభ్యులతో ఏర్పడిన ఎంపికలో అధ్యక్షులుగా గెంజి వెంకట సత్యనారాయణను, ఆలయ ధర్మకర్తలుగా కర్రి నాగేశ్వరరావు , పితాని చిరంజీవి , గెంజి చిన్నారావులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వడిశల సన్యాసినాయుడు తదితరులు ఉన్నారు.

## పింఛన్ సొమ్ముల
# అక్రమ వసూళ్లుపై విచారణ



మాకవరపాలెం : మాకవరపాలెం మండలంలో లచ్చన్నపాలెం గ్రామంలో పెన్షన్‌దారుల వద్ద పండుగ పేరుతో అక్రమ వసూళ్లు చేశారంటూ మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం మాకవరపాలెం ఎంపిడిఓ అరుణశ్రీ విచారణ చేపట్టారు.

# గొలుగొండలో కోవిడ్ వ్యాక్సినేషన్ ప్రారంభం
## కోవిడ్ సెంటర్ మార్పుపై సబ్ కలెక్టర్ మౌర్య ఆగ్రహం



గొలుగొండ : గొలుగొండ మండలంలో బుధవారం నుంచి కోవిడ్ వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల వ్యాప్తంగా ఫ్రంట్ వారియర్స్ అయిన ఆశ కార్యకర్తలు, హెల్త్ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది మొత్తం 208 మందికి వరకు వ్యాక్సిన్ అందించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. కోవిడ్ వ్యాక్సిన్ సెంటర్ గొలుగొండ కస్తూర్బా బాలికల పాఠశాలలో ఏర్పాటు చేయడంపై నర్సీపట్నం సబ్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. కనీస సమాచారం లేకుండా వ్యాక్సిన్ కేంద్రాన్ని ఏ విధంగా మారుస్తారని ప్రశ్నించారు. అనంతరం ఆమె ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రి పరిస్థితులపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలోతహశీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపిడిఓ డేవిడ్‌రాజు, డిటి ఆనందరావు, ఎస్సై ధనుంజయనాయుడు, గొలుగొండ వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశాఖ పరిపాలన రాజధాని కాబోతోంది

## మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గంలో ని భీమిలీ మండలం మజ్జి వలస లో బుదవారం పెదలందరికి ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజనాభివృద్ధి , క్రిడా శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొని మజ్జివలస,లక్ష్మీపురం ,సింగన్న బంధ, మజ్జి పేట , సంబంధించి 415 లక్షలతో నిర్మిస్తున్న 231 గృహాల ఇళ్ల పట్టాలు పంపిణీ, వై యస్ ఆర్ జగనన్న కాలనీకు మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. అనంతరం లబ్ది దారులకు ఇళ్ల పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇళ్ల పట్టాలు పంపిణీ అనేది అర్హులైన పేదలకు అందించటంలో ఇది నిరంతరం ప్రక్రియ అని అన్నారు.మజ్జివలస గ్రామంలో మూడు కోట్ల 86 లక్షల 90 వేలకు సంక్షేమ పథకాలు , రెండు కోట్ల 10 లక్షల పైగా రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు.ఇలా అన్ని లక్ష్మీ పురం, సింగనబంద, మజ్జి పేటలో సంక్షేమపథకాలకు దాదాపుగా 16 కోట్లకు పైగా చేపట్టడం జరిగిందని .అలాగే అభివృద్ధి పనుల కోసం దాదాపుగా మూడు కోట్ల కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. నాలుగు పంచాయితీ లు కలిపి ఇళ్ల పట్టాభిషేకం మజ్జి వలసలో నిర్వహించారు. భూములను అమ్ము కోవద్దని తెలిపారు. విశాఖ పరిపాలన రాజదాని కాబోతుందని దింతో మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఇల్లు కట్టించి ఆయా ప్రాంతాల్లో కావాల్సిన ఇల్లు, రోడ్లు, నీటి సదుపాయం, విద్యుత్, ఇలా అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. భీమిలీ మండలంలో బుధవారం నాడు 93 కోట్ల రూపాయల విలువ చేసే ఇళ్ల పట్టాలు పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. దేవుడి ఆశీస్సులు , మీ దీవెనలు ఉన్నంత కాలం రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రంలో 56 కార్పొరేషన్ ఏర్పాటు చేసి అధికశాతం మహిళలకు అధిక ప్రాధాన్యత ఇవ్వటం జరిగిందన్నారు. బడుగు, బలహీన వర్గాలు వారికి గుర్తింపుని తీసుకొచ్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డి కె దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పెదబాబు,జిల్లా పశు గణా భి వృద్ధి సంస్థ

చైర్మన్ గాడు.వెంకటప్పడు, నాయుకులు తాతి నాయుడు,గాడు శ్రీను, కార్యకర్తలు, లబ్దిదారులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## సచివాలయం నుండి ఇళ్ల పట్టా లబ్ధిదారునితో ఫోన్‌లో మాట్లాడిన జిల్లా కలెక్టర్ డి.మురళీధర్‌రెడ్డి



పెద్దాపురం : నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా ఇళ్ల పట్టాను అందుకున్న లబ్దిదారునితో జిల్లా కలెక్టర్ డి.మురళీధర్ రెడ్డి సచివాలయం నుండి ఫోన్ ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు. మంగళవారం పెద్దాపురం పట్టణం గౌరీకోనేరు 1,2 వార్డు సచివాలయాలను ఆర్డీవో ఎస్.మల్లిబాబు, మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్రలతో కలిసి పరిశీలించారు. ఈ పరిశీలనలో వార్డు వాలంటీర్ ఫోన్ ద్వారా పేదలందరికీ ఇళ్లు లో ఇంటి పట్టాను అందుకున్న లబ్దిదారు లక్ష్మీకి ఫోన్ చేయగా ఆమె భర్తతో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్దిదారు పేరు, సొంతిల్లు ఉన్నదా, ఏం పని చేస్తారు, అద్దె ఇంట్లో వుంటున్నారా, గృహ నిర్మాణానికి ఆప్షన్ ఇచ్చారా అని లక్ష్మి భర్తను అడుగగా సొంతిల్లు లేదని, ఇళ్ల పట్టా అందిందని, సూరంపాలెంలో వాలంటీర్ ప్లాటు చూపించారని, గృహ నిర్మాణానికి ప్రభుత్వమే కట్టించి ఇచ్చేలా ఆప్షన్ ఎంచుకోవడం జరిగిందని కలెక్టర్ కు తెలిపారు. అనంతరం పేదలందరికీ ఇళ్లలో ఎంతమంది లబ్దిదారులకు ఇళ్ల పట్టాలు మంజూరు కాబడినవి, ఎంతమందికి పట్టాలు పంపిణీ చేయబడినవి, ఎన్ని పట్టాలు పెండింగ్‌లో వున్నవి, పెండింగ్ కు గల కారణాలు, డాష్ బోర్డు వివరాలను వార్డు సచివాలయ సెక్రటరీలను, వాలంటీర్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అర్హత కలిగి ,18 సంవత్సరాలు నిండి వివాహం కాబడిన ప్రతీ ఒక్కరికీ ఇళ్ల పట్టాను మంజూరు చేయాలని తెలిపారు.అదేవిధంగా లబ్దిదారుల ఇళ్ల పట్టాలు ఎట్టి పరిస్థితుల్లోను వాలంటీర్ వద్ద ఉంచుకోవద్దని, లబ్దిదారులకు ఫోన్ చేసి పట్టాకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు. ఇళ్ల పట్టాలకు సంబంధించి మంజూరు కాబడిన లబ్దిదారుల వివరాలు, తిరస్కరణకు గురైన దరఖాస్తులు, తిరస్కరణకు గల కారణాలు, తదితర వివరాలను నూరు శాతం పక్కాగా రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా లబ్దిదారులకు సంబంధించి గృహ నిర్మాణ ఆప్షన్ల వివరాలను, టిడ్కో లబ్దిదారుల సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. సచివాలయ నిర్వహణ, పనితీరు పై ఈ సందర్భంగా కలెక్టర్ సంతృప్తి వెలిబుచ్చారు. ఈ పరిశీలనలో తహాశీల్దార్ బి.శ్రీదేవి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ దావీదురాజు, ఆర్ ఐ రాఘవ, మున్సిపల్ సిబ్బంది, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉపా పేరిట అరెస్ట్ చేసిన ప్రజాసంఘాల నాయకులను భేషరతుగా విడుదల చేయాలి

### - ఉపా చట్టాన్ని రద్దు చేయాలి - విశాఖలో ప్రజా, పౌరసంఘాల నాయకులు డిమాండ్




విశాఖపట్నం : ఉపా రద్దు పోరాట కమిటీ మరియు విశాఖ పౌర ప్రజా సంఘాల వేదిక తరపున "ఉపా పేరిట నమోదు చేసిన అక్రమ కేసులు రద్దు చేయాలని, అరెస్టు చేసిన ప్రజాసంఘాల నాయకులను బేషరతుగా విడుదల చేయాలని, ఉపా చట్టాన్ని రద్దు చేయాలనే డిమాండ్లతో రాష్ట్ర ఉపా రద్దు కమిటీ పిలుపులో భాగంగా బుధవారం జీవి యంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ ధర్నా నుద్దేశించి ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ " బ్రిటిష్ వాళ్ళు జాతీయోద్యమ కాలంలో ప్రయోగించిన రౌలత్ చట్టం కంటే క్రూరమైన, రాజ్యాంగ స్ఫూర్తికి, ప్రాథమిక హక్కులకు భావప్రకటనా స్వేచ్ఛకు విరుద్ధమైన చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టంని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విచ్చలవిడిగా ప్రయోగించి ప్రజాసంఘాల నాయకులను అరెస్టు చేశారని ఆరోపించారు. 2020 నవంబరు చివరి వారంలో విశాఖపట్నం జిల్లా ముంచింగ్ పుట్టు, గుంటూరు జిల్లా పిడుగురాళ్ల పోలీసులు 30 మంది హక్కుల, కార్మిక, మహిళా, కర్షక, దళిత, కళా రంగాలకు చెందిన వారిపై ఉపా కేసులు అక్రమంగా బనాయించారని చెప్పారు. నాలుగు దశాబ్దాలుగా ప్రజల హక్కుల కోసం బహిరంగంగా పనిచేస్తున్న ప్రజా సంఘాల నాయకులైన బి.అంజమ్మ, రాజేశ్వరి, అన్నపూర్ణ, కొండారెడ్డి, ఆంజనేయులు, కోటి, విజయ్, క్రాంతి, దుడ్డు ప్రభాకర్లను అరెస్టు చేశారని చెప్పారు. మరో 6గురు హైకోర్టు నుండి అరెస్టు కాకుండా తాత్కాలిక ఉపశమనం పొందారని తెలిపారు. ఈ అక్రమ కేసులు, అరెస్టుల గురించి ప్రజా ప్రతినిధులకు, రాష్ట్ర ప్రభుత్వానికి పలుసార్లు ఫిర్యాదులిచ్చినా కనీస స్పందన లేదన్నారు. ప్రాథమికంగా ఉపా చట్టం ప్రభుత్వంపై అసమ్మతిని, రాజకీయ అభిప్రాయాలను నేరంగా పరిగణిస్తుంది. భావ ప్రకటనా స్వేచ్ఛను ,సంఘటితమయ్యే హక్కును చట్టవ్యతిరేకమైన చర్యలుగా పరిగణిస్తుంది. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులకు ఈ చట్టం వ్యతిరేకం. రాజకీయ సంస్థలను నిషేధించడానికి ఈ చట్టం వీలు కల్పిస్తుంది. కేవలం ఆటంకవాదులు, తీవ్రవాదులనే అనుమానం పేరిట దీర్ఘకాలం జైళ్లలో నిర్బంధించడానికి ఈ చట్టం అవకాశం కల్పిస్తుంది. ఉపా చట్టం నేర న్యాం మూల సూత్రాలను నిరాకరిస్తుంది. ఈ క్రమం ఫాసిజానికి దారితీస్తుంది. అందువలన ఉపా చట్టాన్ని తక్షణం రద్దు చేయాలని అరెస్టు చేసిన ప్రజాసంఘాల నాయకులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పౌర ప్రజా సంఘాల నాయకులు జె వి సత్యనారాయణ మూర్తి, ఆచార్య కె పి సుబ్బారావు,ఎమ్ వెంకటేశ్వర్లు, వై కొండయ్య, కె పద్మ, కె ఎస్ చలం,ఎమ్ పైడిరాజు, ఎమ్ లక్ష్మీ, కె లలిత, బి వెంకట్రావు, పి మణి, కుమార్, పద్మ, ఎమ్ఎ బేగం, నిర్మల, చిరంజీవి, బుజ్జి గణపతి, అనురాధ, పి వి రమణ, మన్మధరావు, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# 'నేతాజీ సేవలు స్ఫూర్తిదాయకం'

### - జాతీయ సేవాపథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి

గాజువాక: ఆజాద్ హిందుపౌజ్ దళపతి నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలు, సేవలు, దేశభక్తి స్ఫూర్తిదాయకమని జాతీయ సేవాపథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో సుభాష్‌చంద్రబోస్ 125వ జన్మదినోత్సవాన్ని శనివారం జరుపుకునే సంధర్భాన్ని పురస్కరించుకొని జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో బుధవారం " నేతాజీ నాయకత్వం" అనే సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకి ముఖ్యవక్తగా భాగ్యలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ ధైర్య, సాహసం, దేశభక్తి, త్యాగం, వ్యూహాత్మక ప్రణాళిక రచన, అధ్భుతమైన వాదనా పటిమ స్ఫూర్తిదాయకమని, ఆయన నాయకత్వం యువతకు మార్గదర్శకమని అన్నారు. ఐ.సి.యస్ (ఇండియన్ సివిల్ సర్వీస్) పరీక్షలో బ్రిటీషువారితో పోటీ పడి అద్భుత ర్యాంకు సాధించి, భారత ప్రజల ముఖ్యంగా యువకుల మేధాశక్తిని ప్రపంచానికి చాటిన మహనీయుడు నేతాజీ అని కొనియాడారు. ఆయన బాటలో యువత నడవాలని కోరారు. నేతాజీ నెలకొల్పిన ఆజాద్ హింద్‌ఫౌజ్ గురించి జాతీయ సేవా పథకం యూనిట్ 2 అధికారిణి వై.అనసూయాదేవి, గాంధీజీ, నేతాలకు గల సంబంధాన్ని లైబ్రేరి అధికారిని శిరీష, నేతాజీ సూక్తుల గురించి ఫిజిక్స్ అధ్యాపకురాలు త్రివేణిలు విద్యార్ధులకు వివరించారు. అనంతరం నేతాజీకి నివాళిగా కళాశాల ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని విద్యార్ధులు నిర్వహించారు. కార్యక్రమ నిర్వాహకులను వలంటీర్లను విద్యార్ధులను కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమకుమారి అభినందించారు. నేతాజీకి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఈనెల 23వ తేదీ నేతాజీ జయంతి రోజున బహుమతులను అందజేయనున్నట్లు భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్ధులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

### ట్రాఫిక్ సిఐ ఈశ్వరావు, ఎస్ఐ రామకృష్ణ



పరవాడ : పరవాడ మండలము లంకెలపాలెం పరిదిలో గల శాంతి టాలెంట్ స్కూల్ లో విద్యార్ధులుకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు.స్దానిక ట్రాఫిక్ ఎస్ ఐ రామకృష్ణ అద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సి ఐ ఈశ్వరావు ముఖ్యఅతిథిగా పాల్గోన్నారు. అనంతరము అయన మాట్లడుతూ రహదారి భద్రత ప్రతిఒక్కరూ బాద్యతగా బావించాలనీ అయన అన్నారు.32వ జాతీయరహదారిభద్రత మాసోత్స వాలో బాగంగాశాంతి టాలెంట్ స్కూల్ లో విద్యార్ధులుకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారుడు ప్రతి ఒక్కరుహెల్మేంట్ దరించాలనీ, నాలుగూ చక్రముల వాహనం నడిపేవారు సీటు బెల్ట్ దరించాలనీకోరారు. ఈకార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ బొండా వెంకట్ శ్రీదర్ తథితర్లు పాల్గోన్నారు.

## కరోన టీకా పంపిణీ కేంద్రాన్ని పరిశీలించిన

### రాష్ట్ర పర్యాటక, శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు




భీమునిపట్నం : భీమిలీ నియోజకవర్గంలోని రేవిడి, వెంకటాపురం పంచాయితీ లో నిర్వహించిన కరోన టీకా పంపిణీ కేంద్రాన్ని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజనాభివృద్ధి , క్రిడా శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పరిశీలించారు. అనంతరం అక్కడే ఉన్న అంగన్వాడీ, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలతో మాట్లాడి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ పద్మనాభం మండలంలో పని చేసే దాదాపుగా 200 మంది ఆశ వర్కర్స్, ఏ ఎన్ ఎం అంగన్వాడీ కార్యకర్తలకు, కరోన వాక్సిన్ టీకా పంపిణీ ప్రభుత్వం తరపున ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. టీకా వల్ల ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉండవని టీకా వినియోగించు కోవాలని మంత్రి అన్నారు. రేవిడి పి హెచ్ సి. అన్ని రకాలుగా వైద్యం అందించేలా కృషి చేస్తామన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో కార్పొరేట్ ఆస్పత్రిలకు దీటుగా సదుపాయాలను కల్పిస్తున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## కూలిన సెల్ టవర్... తప్పిన పెనుప్రమాదం



గాజువాక: నియోజకవర్గ పరిధి గాంధీనగర్ వద్ద సెల్ టవర్ నిర్మిస్తుండగా క్రేన్ అదుపుతప్పడంతో ఒక్కసారిగా సెల్ టవర్ కుప్ప కూలిపోయింది. దీంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. జనవాసాల మధ్య సెల్ టవర్ నిర్మాణాలు చేపట్టవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు స్పష్టంగా ఉన్నప్పటికీ, నిబంధనలకు విరుద్ధంగా జనవాసాల మధ్య సెల్ టవర్ నిర్మించారు. అయితే కూలిన సమయంలో క్రింద పనిచేస్తున్న కార్మికుల పక్కకి పరిగెత్తడంతో ప్రాణ నష్టం తప్పిందని, లేదంటే ప్రాణాలు గాలిలో కలిసిపోయేవని ప్రత్యక్ష సాక్షులు వాపోయారు.

నిర్వహుకులు సంఘ టనా స్థలానికి చేరుకుని పరిస్థితి చక్కదిద్దారు. ఇకనైనా సెల్ టవర్ యాజమాన్యం టవర్ ను ఆపేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. నిర్మాణ సమయంలో ఎక్కువ మంది కార్మికులు లేకపోవడంతో పెను ప్రమాదమే తప్పిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## కాలిన గాయాలతో గుర్తు తెలియని మృతదేహం లభ్యం



గొలుగొండ : గొలుగొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో గల గొలుగొండ పెట్రోల్ బంకు దగ్గరలో పశువుల పాక అనుకొని ఉన్న ఖాళీ స్థలంలో గుర్తుతెలియని మఅతదేహం లభ్యమైంది. కాలిన గాయాలతో మృతదేహం బయటపడటంతో ఈ ప్రాంతం అంతా ఆందోళన నెలకొంది. మృతదేహాన్ని ఎస్సై ధనుంజయనాయుడు సందర్శించారు.

# ప్రజా పంపిణీ వ్యవస్థలో నూతన విధానానికి శ్రీకారం చుడుతున్నాం

- ఫిబ్రవరి 1 నుండి ఇంటి వద్దనే రేషన్ డెలివరీ
- నాణ్యమైన బియ్యాన్ని పంపిణీ చేయడమే లక్ష్యం
- నేడు 2,500 వాహనాలను ప్రారంభించనున్న సీఎం జగన్
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని





గుడివాడ : ప్రజాపంపిణీ వ్యవస్థలో ఎన్నడూ లేని విధంగా నూతన విధానానికి శ్రీకారం చుడుతున్నామని, వచ్చే ఫిబ్రవరి 1వ తేదీ నుండి ఇంటి వద్దనే కార్డుదారులకు రేషన్‌ను డెలివరీ చేయడం జరుగుతుందని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) చెప్పారు. బుధవారం స్థానిక రాజేంద్రనగర్లోని నివాసంలో మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ కార్డుదారులకు ఇంటి దగ్గరే నాణ్యమైన బియ్యం, నిత్యావసర సరుకులను మొబైల్ వాహనాల ద్వారా పంపిణీ చేస్తామని తెలిపారు. దీనిలో భాగంగా ఈ నెల 21వ తేదీ ఉదయం 10.25గంటలకు విజయవాడ బెంజ్ సర్కిల్ వేదికగా కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లాలకు చెందిన 2,500 డోర్ డెలివరీ వాహనాలను సీఎం జగన్మోహనరెడ్డి ప్రారంభించనున్నారని తెలిపారు. ప్రజాసంకల్ప యాత్రలో ప్రజల కష్టాలను జగన్మోహనరెడ్డి స్వయంగా చూశారన్నారు. రోజువారీ కూలీలు, వృద్ధులు, రోగులు పడుతున్న కష్టాలను గమనించి ప్రజాపంపిణీ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువస్తానని హామీ ఇచ్చారన్నారు. దీనిలో భాగంగానే నిత్యావసర సరుకులను కార్డుదారుల ఇంటి దగ్గరే అందజేసేందుకు నిర్ణయించారన్నారు. ముఖ్యంగా నాణ్యమైన బియ్యాన్ని కార్డుదారులకు అందజేయనున్నామని తెలిపారు. గతంలో బియ్యంలో నూకలు, రంగుమారిన శాతం ఎక్కువగా ఉండడంతో పాటు తినని బియ్యం రకాలను రేషన్ దుకాణాల ద్వారా సరఫరా చేయడం జరిగేదన్నారు. మొదటిసారిగా పౌర సరఫరాల శాఖ బియ్యం సేకరణ సమయంలోనే అన్ని జాగ్రత్తలనూ తీసుకుంటోందన్నారు. స్వర్ణ రకం బియ్యం సేకరణకు అత్యధిక ప్రాధాన్యమిచ్చామన్నారు. నూరుశాతం సార్టెక్స్ బియ్యాన్ని సరఫరా చేస్తామన్నారు. నూకలు 25శాతం 15శాతానికి, మట్టి, రాళ్ళను 0.5శాతం నుండి 0శాతానికి, రంగుమారిన బియ్యం గింజల శాతాన్ని 3 నుండి 0.75శాతానికి, పరిపక్వంకాని బియ్యం గింజల శాతాన్ని 5 నుండి 1శాతానికి, పట్టు తక్కువ బియ్యం 13శాతం నుండి 10 శాతానికి తగ్గించి మెరుగుపర్చిన బియ్యాన్ని కార్డు దారులకు అందించడం జరుగుతుంద న్నారు. కల్తీకి అవ కాశం లేకుండా ప్రతి బియ్యం బస్తాకు సీల్ ఉంటుం దని, ప్రతి సంచికీ యూనిక్ కోడ్ ఉండడం వల్ల ఆన్‌లైన్ ట్రాకింగ్ చేయ బడుతుందన్నారు. అన్ని మొబైల్ వాహనాలకు జీపీఎస్ అమర్చడం వల్ల కార్డుదారులు మొబైల్ యాప్ ద్వారా పంపిణీ వివరాలను రియల్ టైంలో తెలుసుకోవచ్చన్నారు. ప్రతిరోజూ సగటున 90కార్డులకు తగ్గకుండా పంపిణీ జరుగు తుందని, దీనిపై సోషల్ ఆడిట్ ఉంటుందన్నారు. ఎలక్ట్రానిక్ తూకం ద్వారా ఖచ్చితమైన తూకంతో సరుకులను అందజేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 9,260 మొబైల్ వాహనాలను రూ.539కోట్లతో కొనుగోలు చేశామన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు వివిధ కార్పోరేషన్ల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు 60శాతం సబ్సిడీతో వాహనాలను అందజేశామని మంత్రి కొడాలి నాని తెలిపారు.

# కిరణ్ కంటి ఆసుపత్రి సేవలు అభినందనీయం

## ఉప రవాణా కమిషనర్ ప్రతాప్



కాకినాడ : పేదలకు కంటి చూపు మెరుగుపరచడంలో కిరణ్ కంటి ఆసుపత్రి చేస్తున్న సేవలు అభినందనీయమని తూర్పు గోదావరి జిల్లా ఉపరవాణా కమిషనర్ సిహెచ్ ప్రతాప్ అన్నారు.కిరణ్ కంటి ఆసుపత్రి 28వ వార్షికోత్సవం సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలో ఆ సంస్థ వ్యవస్థాపకులు డా.సంకురాత్రి చంద్రశేఖర్‌ను బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ప్రతాప్ ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిరణ్ కంటి ఆసుపత్రి ద్వారా ఖమ్మం,ఒరిస్సా,శ్రీకాకుళం, ఏజెన్సీ తదితర వెనుకబడిన ప్రాంతాలలో వృద్ధులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు.శస్త్ర చికిత్సలు అవసర మైన వారికి చికిత్స చేసి వారి వారి గ్రామాలకు తరలించడం ముదావహం అన్నారు. 25 మంది అపార మైన అనుభవంగల వైద్యులతో సుమారు 34 లక్షలకు పైగా కంటి పరీక్షలు నిర్వహించి 3లక్షలకు పైగా కంటి శస్త్ర చికిత్సలు చేయడం కిరణ్ సేవానిరతికి నిదర్శనమని ప్రతాప్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ రవాణా అధికారి ఆర్ సురేష్, వాకర్స్ సంఘ జిల్లా కౌన్సిలర్ అడబాల రత్న ప్రసాద్, డా.దాసరి శ్రీధర్ ,బుద్ధరాజు సత్యనారాయణ రాజు ,రెడ్నం రాజా, రేలింగి బాపిరాజు, నవీన్, కడిమి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీలకు సకల సదుపాయాలు

## - ఆప్షన్-2 లబ్ధిదారులకు అవగాహన - జాయింట్ కలెక్టర్ కీర్తి చేకూరి



కాకినాడ : నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం కింద ఏర్పాటవుతున్న వైఎస్సార్-జగనన్న కాలనీల్లో సకల సదుపాయాలు కల్పించనున్నట్లు జాయింట్ కలెక్టర్ (అభివృద్ధి) కీర్తి చేకూరి పేర్కొన్నారు.కాకినాడలోని రంగరాయ మెడికల్ కాలేజీ ఆడిటోరియంలో కొమరగిరి లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ఆప్షన్-2 నిర్మాణ విధానాన్ని ఎంపిక చేసుకున్న 300 మంది లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ అధికారులు, కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తదితరులతో కలిసి జాయింట్ కలెక్టర్ కీర్తి చేకూరి హాజరయ్యారు. కొమరగిరి లేఅవుట్‌లో కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలోని 29డివిజన్లకు సంబంధించిన లబ్ధిదారులకు 16 వేల ఇళ్ల నిర్మాణం జరగనుందన్నారు. ఈ లేఅవుట్‌లో నీటి సరఫరా, విద్యుత్, రహదారులు తదితర సౌకర్యాలు కల్పించనున్నామని, జనాభా ఆధారంగా పాఠశాలలు,అంగన్‌వాడీ కేంద్రాలు,సచివాలయాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన లేఅవుట్‌లో స్థలం పొందడం అదృష్టమన్నారు. ప్రభుత్వ సహకారంతో లబ్ధిదారుడే స్వయంగా ఇంటిని నిర్మించుకుంటే ప్రభుత్వం దశల వారీగా రూ.1,80వేలు అందించే ఆప్షన్-2ను ఎంపిక చేసుకోవడం ద్వారా దగ్గరుండి నాణ్యవంతంగా ఇంటిని కట్టుకోవచ్చని జేసీ వివరించారు.గృహ నిర్మాణ సామగ్రిని సమర్ధవంతంగా ఉపయోగించుకోవడం, భవిష్యత్ విస్తరణకు ఏర్పాట్లు చేసుకోవడం, పటిష్ట పర్యవేక్షణ, నిర్దేశ సమయంలో నిర్మాణం పూర్తిచేయడం వంటివాటికి ఆప్షన్-2 వీలుకల్పిస్తుందన్నారు. మార్కెట్ ధరలతో పోల్చితే తక్కువ ధరకు నిర్మాణ సామగ్రి లభ్యమయ్యేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందన్నారు. లేఅవుట్‌లోనే వివిధ సంస్థలు సామగ్రిని అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని లబ్ధిదారులు వినియోగించుకోవాలని సూచించారు.మరో 2వారాల్లో గృహ నిర్మాణాలను ప్రారంభించాలని కోరారు.అందరూ ఒకేసారి నిర్మాణం ప్రారంభించడం వల్ల మెటీరియల్ ఖర్చు చాలా వరకు తగ్గుతుందని, త్వరలోనే ఓ అందమైన ఊరు సాక్షాత్కరిస్తుందని కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు.ఆప్షన్-2 ఎంపిక చేసుకున్న లబ్ధిదారులకు అవగాహన కల్పించేందుకు ఫాల్‌జీ ఇటుకలు, మార్బుల్స్, తలుపులు, కిటికీలు, సిమెంట్ తదితర ఇంటి నిర్మాణ సామగ్రి సంస్థల స్టాళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎండీ కార్యాలయ ప్రత్యేక అధికారులు సి.జయరామాచారి, కె.రామచంద్రన్‌బీ వీఎస్‌డబ్ల్యూఎస్ జేడీ మల్లికార్జున్, హెబిటేట్ ఫర్ హ్యూమానిటీ ఎన్‌జీవో ప్రతినిధి ప్రవీణ్ పాల్, హౌసింగ్ పీడీ జీవీ ప్రసాద్, ఇతర హౌసింగ్ అధికారులు, లబ్ధిదారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు హాజరయ్యారు.

# 23న స్వామివారి ప్రసాద వితరణ



కాకినాడ : ధనుర్మాస సందర్భంగా స్థానిక డైరీఫారమ్ సమీపాన ఉన్న పళ్లంరాజు నగర్‌లో వేంచేసి యున్న శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో నెల రోజులపాటు విశేష సేవాకార్యక్రమాలలో పాల్గొన్న భక్తులకు విశేష అర్చనాది కార్యక్రమాలకు సహకరించిన భక్తులకు ఈనెల 23 ఉదయం 10 గం॥ నుండి ఆలయ ప్రాంగణంలో ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి తెలిపింది. ధనుర్మాస సందర్భంగా పూజలు చేయించిన భక్తులతోపాటు తిరుప్పావై పఠించిన భక్తులకుకూడా ప్రసాదాన్ని అందజేయబడుతుందని కావున భక్తులందరూ పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించాల్సిందిగా కోరారు. గత నెలరోజులుగా ధనుర్మాస కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించిన భక్తులయొక్క సహకారం ఎంతో విలువైనదని ఈ ఆలయంలో ప్రతీనెల విశేష పర్వదిన కార్యక్రమాలు నిర్వహించబడుతోందని భక్తులందరూ పాల్గొని స్వామి వారి అనుగ్రహాన్ని పొందాల్సిందిగా ఆలయ కమిటీ కార్యదర్శి విక్రమ్ విజ్ఞప్తిచేసారు.

# కార్మికులకు వేతనాలు ఇవ్వాలి

## టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, అధ్యక్షుడు గంటా నూకరాజు



భీమునిపట్నం: మధ్యాహ్నం భోజనం పథకం కార్మికులను, పబ్లిక్ టాయిలెట్స్ లో పనిచేస్తున్న శానిటరీ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షుడు గంటా నూకరాజు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.బుధవ్వారం టి.డి.పి. కార్యాలయం లో గంటా నూకరాజు మాట్లాడుతూ.గత ఆరు మాసాలుగా స్కూల్ లో పనిచేస్తున్న మధ్యాహ్నం భోజనం పథకం కార్మికులకు, పబ్లిక్ టాయిలెట్స్ లో పనిచేస్తున్న శానిటరీ కార్మికులకు వేతనాలు చెల్లించకుండా ప్రభుత్వం మీనమేషాలు లెక్కపెడుతుందని అన్నారు. పేద కుటుంబంలో చాలీచాలని వేతనాలతో బ్రతుకుజీవుడా అని జీవిస్తున్న వీరికి నెలలుగా వేతనాలు పెండింగ్ పెడితే వారి కుటుంబ పోషణ ఎలా సాగుతుందని గంటా నూకరాజు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో ఆహారాన్ని అందించడంలో భోజన కార్మికుల పాత్ర చాలా కీలకమని అన్నారు. ఇతర సంస్థల నుండి ఆహారాన్ని తయారు చేసి తెస్తున్నప్పటికీ ఆహారం పంపిణీలో పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించడంలో కార్మికుల పాత్ర చాలా గొప్పదని అన్నారు. కరోనా లాంటి సమయంలో ఇంకా వారికి ప్రభుత్వం నుండి పూర్తిస్థాయి భరోసా ఇచ్చి సహకారం అందించవలసిన సమయంలో ఇలా ఇబ్బందులకు గురిచేయడం మంచిది కాదని చెప్పారు. అదే విధంగా పబ్లిక్ టాయిలెట్స్ లో పనిచేస్తున్న శానిటరీ కార్మికుల యొక్క సేవలు వర్ణనాతీతమని ఇలాంటి వారికి ప్రభుత్వం ఆదుకోవాలే తప్ప సమస్యలు సృష్టించడం, ఆర్థిక ఇబ్బం దులకు గురిచేయడం మంచిదికాదని అన్నారు. తక్షణమే వీరికి ఇప్పటివరకు బకాయిపడ్డ వేతనాలను చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వానికి గంటా నూకరాజు విజ్ఞప్తి చేశారు.

# మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలి




నాతవరం : కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి అడిగర్ల రాజు డిమాండ్ చేశారు. ఢిల్లీలో ఆందోళన చేస్తున్న రైతులకు మద్దతుగా బుధవారం నాతవరం మండలం కెవి.శరభవరం, పిఎన్‌డిపాలెం గిరిజన గ్రామాల్లో ధర్నా చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ రైతులకు నష్టం కలిగించే చట్టాలను వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు.

కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తుందని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించండి



దేవరాపల్లి : మండలంలోని పలు గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని సిపిఎమ్ గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు.సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని వాలాబు పంచాయతీ శివారు కోడాపల్లి గిరిజన గ్రామంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు డి. వెంకన్న మాట్లాడుతూ, మారుమూల గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తక్షణమే అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్ల సౌకర్యానికి కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు సిహెచ్. రాజు,బిటి దోర,కే. అప్పన్న, సిహెచ్, దేవుడు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వ్యాక్సినేషన్ ప్రక్రియ పడక్బందీగా జరగాలి

## నర్సీపట్నం సబ్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య



మాకవరపాలెం : వ్యాక్సినేషన్ కార్యక్రమం పకడ్బందీగా జరగాలని నర్సీపట్నం సబ్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య అన్నారు. మాకవరపాలెం పిహెచ్‌సిలో బుధవారం ప్రారంభించిన కోవిడ్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యాక్సినేషన్ కార్యక్రమం సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాణీఅమ్మాజి, ఎంపిడిఒ అరుణశ్రీ పాల్గొన్నారు.

# ఘనంగా ఆడారి జన్మదిన వేడుకలు



దేవరాపల్లి : విశాఖ డెయిరీ సీఈఓ, వైఎస్‌ఆర్సిపి అనకాపల్లి పార్లమెంటు నాయకులు ఆడారి ఆనంద్ కుమార్ జన్మదిన వేడుకలు మండలంలోని కలిగోట్ల పాల కేంద్రం వన్ లో బుధవారం కేక్ కట్ చేసి ఆనంద్ కుమార్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలు సంఘం అధ్యక్షులు గొర్రెపోటు నరసింహ మూర్తి సంఘం డైరెక్టర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అవనిలో అవధులు లేనిది మనిషి మేధ ఒక్కటే

## పరిశ్రమలశాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి





**మెడ్ టెక్ జోన్ లో స్కిల్ విజ్ఞాన్ కేంద్రాన్ని ప్రారంభించిన పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి**

**ఇతర రాష్ట్రాలకన్నా అత్యుత్తమ జీవన ప్రమాణాలు, వైద్యం, నైపుణ్యానికి పెద్దపీట ముఖ్యమంత్రి మనసులోంచి పుట్టిన అద్భుత ఆవిష్కరణ ఆలోచన శక్తికి సాంకేతిక నైపుణ్యతను జోడించినపుడే అన్ని రంగాల్లో ముందుంటాం మెడ్ టెక్ జోన్ పరిశోధనలు, తయారీకి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం**

విశాఖపట్నం : భవిష్యత్ లో శాస్త్రవేత్తల పరిశోధనలు, సరికొత్త ఆవిష్కరణలకు పెద్దపీట వేసే పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలకు సంపూర్ణ సహకారం ప్రభుత్వం నుంచి ఉంటుందని పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం గత పొరపాట్లను సరి చేస్తూ మంచి భవిష్యత్ ను నిర్మిస్తోందన్నారు. మౌలిక సదుపాయాల కల్పనలో కీలకమైన నైపుణ్య వనరులపట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించిందన్నారు. విశాఖపట్నంలోని మెడ్ టెక్ జోన్ ను మంత్రి మేకపాటి బుధవారం సందర్శించారు. అక్కడ ఏర్పాటైన స్కిల్ విజ్ఞాన్ సెంటర్ ని పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. బయోటెక్నాలజీ ఆధారిత స్కిల్ సెంటర్ తో భవిష్యత్ లో వైద్య, పరిశోధనారంగంలో రాణించాలనుకునే యువతకు మేలు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వైద్యరంగ పరిశోధనలు, టెక్నాలజీ, నైపుణ్యంపై మంత్రి ప్రసంగాన్ని శాస్త్రవేత్తలు ప్రత్యేకంగా అభినందించారు. ఇంత వరకూ ఏ మంత్రి ఈ స్థాయి అవగాహనతో, అండగా నిలబడి మాట్లాడలేదని సంతోషం వ్యక్తం చేశారు. చిన్నతనం నుంచే మంచి విలువలు, సంస్కృతి, క్రమ శిక్షణ, అంకితభావం నిండిన మానవవనరులుగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి ధ్యేయమని మంత్రి మేకపాటి పేర్కొన్నారు.

సమాజానికి మంచి చేసే ప్రజలకు వసతులను సులువు చేసే ఆవిష్కరణలు చేపట్టాలని మంత్రి గౌతమ్ రెడ్డి శాస్త్రవేత్తలకు పిలుపునిచ్చారు. టెక్నాలజీ, పరిశోధనలు, ఆవిష్కరణలు, వైద్య రంగం పరికరాల తయారీలో మెడ్ టెక్ జోన్ మొక్కలా మొదలై మహావృక్షంలా మారుతుందని మంత్రి కొనియాడారు. అంతకు ముందు మెట్ టెక్ జోన్ ప్రాంగణంలో కొలువై ఉన్న అత్యాధునిక పరికరాలు, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో తయారైన వస్తువులు, వాటికి ఉపయోగించే వస్తువలను మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి ఆసక్తిగా పరిశీలించారు. కరోనా సమయంలో మాస్కులు, వెంటిలేటర్ల తయారీలో లాక్ డౌన్ ని కూడా లెక్కచేయకుండా శ్రమించిన మెడ్ టెక్ జోన్ శాస్త్రవేత్తలు, ఉద్యోగులను మంత్రి ఈ సందర్భంగా అభినందించారు. మెడ్ టెక్ జోన్ లోనే రూ. లక్ష ఇరవై ఐదువేలతో తయారైన ఖర్చు పెట్టి అత్యాధునిక టెక్నాలజీ, సెన్సార్లు, కెమెరాలతో రోగి వ్యాధిని గమనించి, చికిత్స చేసే ఓ యంత్రాన్ని మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి ఆవిష్కరించారు. ప్రఖ్యాత నగరాల్లోనూ ఇంకా అందుబాటులోకి రాని ఈ ఆవిష్కరణ పనితీరును మెట్ టెక్ జోన్ సీఈవో జితేందర్ శర్మను మంత్రి మేకపాటి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మెడ్ టెక్ జోన్ సీఈవో జితేందర్ శర్మ, పరిశ్రమల శాఖ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం జవ్వాది, ఏపీఐఐసీ ఎండీ రవీన్ కుమార్ రెడ్డి, విశాఖపట్నం పరిశ్రమల శాఖ అధికారులు, మెడ్ టెక్ జోన్ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.



యువత క్రీడలతో రాష్ట్రానికి

# గుర్తింపు తీసుకురావాలి

- వీసీ ప్రసాద రెడ్డి



ఆంధ్రాయూనివర్శిటీ : యువత క్రీడల్లో రాణిస్తూ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపును తీసుకురావాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఆన్‌లైన్‌లో జరిగిన అంతర్జాతీయ తైక్వాండో పోటీలలో పతకాలు సాధించిన వారికి బుధవారం తన కార్యాలయంలో ఆయన అభినందించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో పాల్గొనడం, పతకాలు సాధించడం రాష్ట్రానికి గర్వకారణమన్నారు. యువత విద్యతో సమానంగా క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. యువతను అన్ని రంగాలలో ప్రోత్సహించే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి కృషిచేస్తున్నారన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుంటూ క్రీడల్లో ఉన్నతంగా రాణించాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయిలో 15 దేశాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్న టోర్నమెంట్‌లో విశాఖ చిన్నారులు 10 బంగారు, 04 కాంస్య, 02 రజత పతకాలను సాధించడం గర్వకారణమన్నారు. చిన్నారులను క్రీడల్లో ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను అభినందించారు. వీరి సహకారం, తోడ్పాటుతో చిన్నారులు అంతర్జాతీయ వేదికలపై రాణిస్తూ పతకాలు సాధించడం సాధ్యపడుతోందన్నారు. బాలికలు, మహిళలకు ఆత్మరక్షణకు ఇటువంటి విద్యలు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. పాఠశాల, కళాశాల స్థాయిలో ఇటువంటి విద్యలపై శిక్షణ అందించాలని సూచించారు. కార్యక్రమంలో అకడమిక్ డీన్ ఆచార్య కె.వెంకట రావు, విశాఖ తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి పి.గణేష్ కుమార్, తైక్వాండో కోచ్ మిథిలేష్ కుమార్, అసోసియేషన్ ఇసి సభ్యులు ఎస్.మిలింద్ కుమార్, పతకాలు సాధించిన యువత, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ర్యాంకింగ్స్‌లో పంత్ నయా రికార్డు

న్యూఢిల్లీ భారత్‌ఆస్ట్రేలియా సిరీస్ ముగిసిన నేపథ్యంలో ఐసీసీ తాజాగా టెస్టు ర్యాంకింగ్స్‌ను ప్రకటించింది. గబ్బా టెస్టు హీరో రిషభ్ పంత్ తన కెరీర్‌లోనే అత్యుత్తమ ర్యాంక్‌ను అందుకున్నాడు. 691 పాయింట్లతో 13వ ర్యాంక్‌కు దూసుకెళ్లాడు. ఈ ర్యాంకింగ్స్‌లో పంత్ ఓ ఘనత సాధించాడు. సుదీర్ఘ ఫార్మాట్ ప్రస్తుత వికెట్‌కీపర్లలో అతడే టాప్‌లో ఉన్నాడు. పంత్ తర్వాత స్థానంలో దక్షిణాఫ్రికా వికెట్‌కీపర్ క్వింటన్ డికాక్ ఉన్నాడు. డికాక్ 677 పాయింట్లతో 15వ ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. కాగా, నాలుగో ఇన్నింగ్స్‌లో 91 పరుగులు సాధించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన గిల్ 68వ ర్యాంక్ నుంచి 47వ స్థానానికి ఎగబాకాడు.

# పన్నుల వసూళ్ల పురోగతిపై కమిషనర్ సమీక్ష



విశాఖపట్నం : జివిఎంసి పరిధిలోని వసూలు కావలసిన ఆస్తి పన్నులను వేగవంతం చేయాలని జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన సంబందిత అధికారులను ఆదేశించారు. బుధవా రం, వి.ఎం.ఆర్.డి.ఎ చిల్డ్రన్ ఎరీనా థియేటర్ లో అదనపు కమిషనర్ ఆషా జ్యోతి, డి.సి(ఆర్), జోనల్ స్థాయి అధికారుల నుండి వార్డు సచివాలయ పరిపాలనా కార్యదర్శుల స్థాయి వరకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆస్తి పన్ను, ఖాళీ జాగా పన్ను, నీటి చార్జీలు, డి.లైసెన్స్ ఫీజులు. కళ్యాణ మండపాలు, దుకాణాలు, మార్కెట్లు నుండి రావాల్సిన ఫిజులు, అద్దెలు నూరు శాతం వసూలు చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 350కోట్లు టార్గెట్ పట్టామని, ప్రస్తుతం రూ. 227.40కోట్లు వసూలైనదని మిగిలినవి ఫిబ్రవరి చివరి నాటికి 95శాతం వసూలు చేయాలని ప్రతీ రెవెన్యూ అధికారికి లక్ష్యాన్ని నిర్దేశించారు. అందుకు ముందుగానే యాక్షన్ ప్లాన్ తయారు చేసుకొని కలక్షన్ ను మెరుగు పరచాలని ఆదేశించారు. 75 శాతం కన్నా తక్కువ పన్నులు వసూలు చేసిన రెవెన్యూ అఫీసర్లు, రెవెన్యూ ఇన్ స్పెక్టర్లు మరియు వార్డు సచివాలయ పరిపాలనా కార్యదర్శుల యొక్క జీతాలు ఆపాలన్నారు. మార్కెట్ విలువ ప్రకారం దుకాణాలు, కళ్యాణ మండపాలు అద్దెలు ఏ విధంగా ఉన్నాయి, వారు జివిఎంసి కి ఏ విధంగా చెల్లిస్తున్నారు, వారం రోజులలోగా నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు సేవలు, మౌళిక వసతులు కల్పనే లక్ష్యంగా మన రాష్ట్ర ప్రభుత్వం వార్డు సచివాలయ వ్యవస్థను స్థాపించిందని, అందుకు వార్డు కార్యదర్శులుగా మీ బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని, ప్రజలు మనపై ఎంతో నమ్మకంతో వస్తారని, వారు పెట్టుకున్న అర్జీలను సిటిజన్ చార్టు ప్రకారం నిర్ణీత గడువులో పూర్తీ చేయాలని లేని యెడల క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని వార్డు పరిపాలనా కార్యదర్శులను హెచ్చరించారు. కొంతమంది కార్యదర్శులు డైరీలు రాయకపోవడం గమనించి, వారి యొక్క జీతాలు నిలిపి వేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆషా జ్యోతి, డి.సి.(రెవెన్యూ) ఏ. రమేష్ కుమార్, అందరు జోనల్ కమిషనర్లు, రెవెన్యూ ఆఫీసర్లు, రెవెన్యూ ఇన్ స్పెక్టర్లు, వార్డు సచివాలయ పరిపాలనా కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల పట్టాలు మంజూరు నిరంతర ప్రక్రియ

*పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు*



విశాఖపట్నం : అర్హులైన పేదలకు దరఖాస్తు చేసుకున్న వెంటనే ఇళ్లపట్టాలు మంజూరు చేయడం జరుగుతుందని పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం భీమిలి నియోజకవర్గంలోని మజ్జి వలస లో నిర్వహించిన పేదలందరికి ఇళ్ళు కార్యక్రమంలో ఆయన పాల్గొని మహిళలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇళ్ల పట్టాలు పంపిణీ అనేది అర్హులైన పేదలకు అందించేందుకు నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. మజ్జివలస గ్రామంలో రూ. 3 కోట్ల 86 లక్షల 90 వేలకు సంక్షేమ పథకాలు అందించామని, రూ.2 కోట్ల 10 లక్షల పైగా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే లక్ష్మీ పురం, సింగనబంద , మజ్జి పేటలో సంక్షేమపథకాలకు దాదాపుగా రూ.16 కోట్లకు పైగా చేపట్టడం జరిగిందని, దాదాపుగా రూ.3 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. నాలుగు పంచాయితీ లకు కలిపి మజ్జి వలసలో ఇళ్ల పట్టాభిషేకం నిర్వహించామన్నారు. భూములను అమ్ముకోవద్దని, విశాఖపట్నం పరిపాలన రాజదాని కాబోతుందని రానున్న కాలంలో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఇల్లు కట్టించి ఆయా ప్రాంతాల్లో రోడ్లు, నీటి సదుపాయం, విద్యుత్ , ఇలా అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు.

## మధురవాడలో జాతీయ రహదారుల భద్రత మాసోత్సవాలు




మధురవాడ : పీఎంపాలెం క్రికెట్ స్టేడియం దరి సాంకేతికఇంజనీరింగ్ కళాశాల మైదానంలో డిటిసి రాజారత్నం ఆధ్వర్యంలో 32 వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాయింట్ కలెక్టర్ వేణుగోపాలరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు సామాజిక ఉద్యమంలా ప్రచారం నిర్వహిస్తున్నామని,గతంలో వారం రోజుల పాటు రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించేవారుఅని,ఆశించిన స్థాయిలో ప్రజల్లో చైతన్యం పెరగకపోవడంతో నెల రోజుల పాటు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు.రవాణాశాఖ అధికారులు పాఠశాలలు,కళాశాల ప్రిన్సిపాలతో,పోలీస్ అధికారులతో తరచూ సమావేశాలు ఏర్పాటు చేసి విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తున్నారని అన్నారు.వేగం కంటే ప్రాణం మిన్న అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తెరిగి వాహనాలను నడపాలని కోరారు. జరుగుతున్న రోడ్డు ప్రమాదంలో మృతి చెందినవారిలో70శాతం మంది 20 నుండి 45 సంవత్సరాల మధ్య వయస్కులైన వారేనని ఆవేదన వ్యక్తంచేశారు.అనంతరం రోడ్డు భద్రతమహోత్సవాల సందర్భంగా రూపొందించిన పోస్టర్ ను డిటిసి రాజారత్నం తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం 32వ జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆర్.టి.ఓ.లు ఆర్.సి.హెచ్. శ్రీనివాస్,కె.వి ప్రకాష్,పీఎంపాలెం ట్రాఫిక్ సీఐ.టి.విజయకుమార్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు టీ.హరిప్రసాదరావు,వై. శ్రీనివాసరావు,ఆర్.అనిల్, ఆర్.మునిషా, వి.వెంకటరావు, మురళీకృష్ణ,సంజీవరావు,డిపి. రంగారావు, టి.వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## శశికళకు అస్వస్థత.. ఆస్పత్రికి తరలింపు

బెంగళూరు: తమిళనాడు దివంగత సీఎం జయలలిత నెచ్చెలి శశికళ బెంగళూరులోని సెంట్రల్ జైలులో అస్వస్థతకు గురయ్యారు. జ్వరం, వెన్నునొప్పితో బాధపడుతున్న ఆమెను జైలు అధికారులు ఆస్పత్రికి తరలించారు. రాత్రి నుంచి శ్వాసతీసుకోవడంలో కూడా ఇబ్బంది పడటంతో ఆమెకు ర్యాపిడ్ యాంటిజెన్ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షల్లో కొవిడ్ నెగెటివ్‌గా తేలింది. అయితే, మరింత కచ్చితత్వం కోసం ఆమెకు ఆర్‌టీ-పీసీఆర్ పరీక్ష చేసినట్టు సమాచారం. మరికొద్ది గంటల్లో నివేదిక వచ్చే అవకాశం ఉంది. జైలులోని ఆస్పత్రిలో చేరే సమయంలో ఆమె రక్తంలో ఆక్సిజన్ స్థాయిలు తక్కువగా ఉండటంతో కరోనా సోకి ఉంటుందని వైద్యులు అనుమానం వ్యక్తంచేసినట్టు సమాచారం.

# విఎంఆర్డీఏ ఆర్ధిక మరియు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షా సమావేశం



విశాఖపట్నం : విఎంఆర్డిఏ ఆర్థిక మరియు అభివృద్ధికార్యక్రమాలపై పేపర్స్ లెయిడ్ అన్ టేబుల్ కమిటీ చైర్మన్ ఎలమంచిలి వెంకట బాబు రాజేంద్ర ప్రసాద్, సభ్యులు ఇల్లా వెంకటేశ్వర రావు మరియు చిక్కాల రామచంద్రరావు బుధవారం సమీక్షించారు. విఎంఆర్డిఏ మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వరరావు విఎంఆర్డిఏ పరిధి, లక్ష్యాలు, చేపడుతున్న కార్యక్రమాలు, ఆర్థికపరమైన అంశాలపై పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా కమిటీ సభ్యులకు వివరించడం జరిగింది. అనంతరం కమిటీ చైర్మన్ ఎలమంచిలి వెంకట బాబు రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ విఎంఆర్డిఏ 2016-17 మరియు 2017-18 సంవత్సరానికి సంబంధించి ఆడిట్ వివరాల గురించి మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వరరావు, అదనపు కమిషనర్ మనజీర్ సామున్ జీలానీ, గణాంకా అధికారితో చర్చించడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా విశాఖ పారిశ్రామికంగా మరియు ఆర్థిక రాజధానిగా ఎదుగుతున్న నేపథ్యంలో,భవిష్యత్ లో అభివృద్ధిపరంగా చేపట్టవలసిన చర్యలు గురించి సూచనలు, సలహాలు కమిటీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. విఎంఆర్డిఏ చేప్పట్టిన ప్రాజక్టు పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మాస్టర్ ప్లాన్ రహదారుల గురించి మాట్లాడుతూ .. మాస్టర్ ప్లాన్ రహదారులను క్షేత్ర స్థాయిలో ముందుగానే సర్వే రాళ్ళతో మార్కింగ్ చేసిన యెడల కొనుగోలుదారులు మోసపోకుండా ఉంటారని అభిప్రాయపడ్డారు. అనకాపల్లి నుంచి ఆనందపురం 6 లైన్స్ రహదారి అభివృద్ధి కొరకు విఎంఆర్డిఏ చొరవ తీసుకోవాలని సూచించారు. చారిత్రక ఎర్రమట్టి దిబ్బలు కనుమరుగవుతున్నాయని వాటి పరిరక్షణ కోసం సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం విశాఖలో కాలుష్య తీవ్రత చాల ఆందోళనకరంగా ఉన్నదని, ఈ కాలుష్యం నియంత్రణకు శాస్త్రీయ పద్ధతిలో అధ్యయనం చేసి తగిన చర్యలు తీసుకోవాలని, అదేవిదంగా విఎంఆర్డిఏ చేపట్టిన మొక్కలను నాటే కార్యక్రమాన్ని అభినందించారు. ఈ సమావేశంలో అదనపు మెట్రోపాలిటన్ కమిషనర్ మనాజీర్ జిలానీ సామూన్, కార్యదర్శి గణేష్ కుమార్, చీఫ్ ఇంజనీర్ కే.రామ్మోహన్ రావు, డివిజినల్ అటవీ అధికారి శ్రీ శాంతి స్వరూప్, ముఖ్యగణాంకా అధికారి నిర్మలమ్మ, చీఫ్ అర్బన్ ప్లానర్ సురేష్ కుమార్ మరియు ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com